@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మీ వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
బుధవారం 11 నవంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
తెలుగు డిజిటల్ దినపత్రిక
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో
వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు,
నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



వాయు కాలుష్యంలోనూ 'విశ్వగురువు' కావాలా?

- దిల్లీలో విషవాయువులతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు
- 59 కాలుష్య పర్యవేక్షణ కేంద్రాల్లో 36 చోట్ల పీఎం2.5 వివరాలు కనిపించడం లేదని ఖర్గే ఆరోపణ
- కాలుష్య నివారణ నిధుల వినియోగంపై ప్రశ్నలు
- 'హవా కా హిసాబ్' చెప్పాలని ప్రధానికి సవాల్

తిరుపతిలో డిక్సన్ టెక్నాలజీస్‌కు భూ కేటాయింపు

తుపాను పోయినా తీరని వరద కష్టాలు



జల దిగ్బంధంలో గోదావరి జిల్లాలు

పశ్చిమ గోదావరి జిల్లాలో గోస్తాని డ్రెయిన్ ఉప్పొంగి ప్రవహిస్తోంది

పెనుమంట్ర మండలం సోమరాజు ఇల్లిందపర్రు గ్రామంలోని పంట పొలాలు ముంపునకు గురయ్యాయి



ప్రపంచ సంక్షోభాల్లో భారత్ వైపే చూపు

- మోదీ నాయకత్వంపై బీజేపీ వ్యాఖ్యలు
- మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందన్న బీజేపీ
- గత 12 ఏళ్లలో భారత్ ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడి
- విదేశాంగ అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలన్న కాంగ్రెస్
- భారత్-ఉక్రెయిన్ సంబంధాల బలోపేతంపై జెలెన్‌స్కీ-మోదీ చర్చ
- శాంతియుత పరిష్కారానికి సహకరిస్తామని మోదీ హామీ



- భారీ పెట్టుబడులకు ఏపీ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్!
- ఏఐ డేటా సెంటర్లు, రోబోటిక్స్, సెమీకండక్టర్ రంగాలకు కొత్త విధానాలు
- రూ.31,387 కోట్లతో భీమిలిలో ఏఐ డేటా సెంటర్
- డిక్సన్ యూనిట్‌తో 2,300 మందికి ఉద్యోగాలు
- టీటీడీలో కొత్త పోస్టులు.. విద్యుత్ రంగంలో కీలక నిర్ణయాలు

అమరావతి

రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడం, సాంకేతిక రంగాల్లో కొత్త అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఐటీ, కృత్రిమ మేధస్సు (ఏఐ), రోబోటిక్స్, సెమీకండక్టర్ రంగాలకు సంబంధించి మూడు కీలక విధానాలకు ఆమోదం తెలిపింది. డేటా సెంటర్ల ఏర్పాటుతో పాటు విద్యుత్, గ్రీన్ ఎనర్జీ, పట్టణాభివృద్ధి, పోలీసు వ్యవస్థలో నూ పలు ప్రతిపాదనలకు పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో 34 అజెండా అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

మూడు కీలక విధానాలకు ఆమోదం

2026-31 ఏవీజీసీ-ఎక్స్‌ఆర్ విధానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2026-2036 రోబోటిక్స్, ఫిజికల్ ఏఐ విధానానికీ పచ్చజెండా ఊపింది. సెమీకండక్టర్, డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ 4.0లో సవరణలకు ఆమోదముద్ర వేసింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఈ-ప్యాక్ డేటా సెంటర్ సొల్యూషన్స్ సంస్థ మాడ్యులర్ ఎక్విప్‌మెంట్ తయారీ యూనిట్ ఏర్పాటుకు - మిగతా3లో

పీఠాల కోసం కూటమి నేతల పోటాపోటీ!



- ఈ నెల 20న జడ్పీ ఛైర్మన్ల ఎన్నికలు..
- 27 జిల్లాల్లో కూటమికే ఆధిక్యం
- టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య పదవుల పంపకాలపై చర్చలు
- ఆశావహుల ప్రయత్నాలు ముమ్మరం
- కొన్ని జిల్లాల్లో పేర్లు దాదాపు ఖరారు.. మరికొన్ని చోట్ల తీవ్ర పోటీ

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా పరిషత్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఈ నెల 20న ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించడంతో అధికార కూటమిలో రాజకీయ సందడి మొదలైంది. ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కూటమి.. అల్లూరి సీతారామరాజు జిల్లా మినహా మిగిలిన 27 జిల్లాల్లో జడ్పీ ఛైర్‌పర్సన్ పదవులను దక్కించుకునే అవకాశముంది. దీంతో జడ్పీటీసీ సభ్యులుగా గెలిచిన కూటమి నేతలు ఛైర్మన్ పీఠాలపై ఆశలు పెట్టుకున్నారు. పదవుల కోసం తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. పార్టీల మధ్య - మిగతా3లో



అర్నబ్ తుపానుతో భారీ నష్టం

తుపాన్లతో 4.61 లక్షల హెక్టార్లలో పంట నష్టం..

వెంటనే నమోదు పూర్తి చేయాలి: అచ్చెన్నాయుడు!

అర్నబ్, మురసు తుపాన్లతో రైతులకు తీవ్ర నష్టం

7.09 లక్షల మందికి పైగా రైతులపై ప్రభావం

ఉద్యాన పంటల నష్టాల నమోదులో జాప్యంపై మంత్రి అసంతృప్తి

అర్హులైన ప్రతి రైతుకూ పరిహారం అందిస్తామని హామీ

బ్రిటీష్ కాలం నాటి మానవ అవశేషాలను భారత్‌కు అప్పగించిన ఆక్స్‌ఫర్డ్ మ్యూజియం!



- బ్రిటిష్ కాలంలో ఆక్స్‌ఫర్డ్ మ్యూజియానికి చేరిన నాగాల మానవ అవశేషాలు
- తిరిగి అప్పగించేందుకు అంగీకరించిన మ్యూజియం
- 30 మంది నాగా ప్రతినిధులతో బ్రిటన్‌లో ఒప్పందం
- పుర్రెలతో కూడిన ఈ అవశేషాలు 1910--1940 మధ్య ఆక్స్‌ఫర్డ్‌కు చేరినట్లు అంచనా
- ఒకే స్మారక స్థలం వద్ద గౌరవప్రదంగా సమాధి చేయాలని గిరిజన నాయకుల నిర్ణయం



సముద్ర గర్భంలోకి భారత్ సాహసయాత్ర..

- సముద్రయాన్ ప్రాజెక్టులో భాగంగా 'మత్స్య-6000' జలాంతర్గామిని అభివృద్ధి చేస్తోన్న భారత్
- ముగ్గురు వ్యక్తులను 6 వేల మీటర్ల లోతుకు తీసుకెళ్లేలా దీని రూపకల్పన
- 600 బార్‌ల నీటి ఒత్తిడిని తట్టుకునేలా టైటానియంతో గోళాకార గది నిర్మాణం



మోదీతో పెద్దగా పరిచయం లేదు..
ఎదురుపడినా కళ్లలోకి చూడరు

- కొత్త పుస్తకం 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్'లో ప్రధాని మోదీపై వ్యాఖ్యలు
- రాజకీయ ప్రయాణాలు, దేశంపై దృక్పథాలు వేర్వేరని వెల్లడి
- రాజీవ్ గాంధీ హత్యకు సంబంధించిన విషాద జ్ఞాపకాలను పంచుకున్న కాంగ్రెస్ అగ్రనేత

వాయు కాలుష్యంలోనూ 'విశ్వగురువు' కావాలా?

న్యూఢిల్లీ, నవంబర్ 10: దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం తీవ్రరూపం దాల్చడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. వాయు కాలుష్యంలో దిల్లీ 'విశ్వగురువు'గా ఎందుకు మారుతోందని ప్రశ్నించారు. కాలుష్య నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అరకొర చర్యలు, ప్రచార ఆర్భాటాలు, హామీలు, ఇతరులపై నిందలు వేయడమే బీజేపీ ప్రభుత్వ విధానంగా మారిందని మండిపడ్డారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందించడం ప్రభుత్వ బాధ్యత అని, అది ఎవరికో ఇచ్చే ప్రత్యేక హక్కు కాదని స్పష్టం చేశారు.

ప్రధాని హామీ ఏమైంది?

2019 మే 8న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాయు కాలుష్యాన్ని దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సవాలుగా గుర్తించారని ఖర్గే గుర్తుచేశారు. అయితే ఆ సమస్య పరిష్కారానికి ఆయన ప్రభుత్వం ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. దిల్లీ--ఎన్‌సీఆర్ ప్రాంతంతో పాటు ఉత్తరప్రదేశ్, బిహార్, హరియాణా, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోనూ ప్రజలు కలుషిత గాలితో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణపై ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి మోదీ దేశానికి 'హవా కా హిసాబ్' (గాలి లెక్క) చెప్పగలరా? అని సవాల్ విసిరారు.

59 కేంద్రాల్లో 36 చోట్ల పీఎం2.5 వివరాలు లేవా?

దిల్లీలో కాలుష్య స్థాయిలు తీవ్రంగా ఉన్న సమయంలో 59 వాయు నాణ్యత పర్యవేక్షణ కేంద్రాల్లో 36 కేంద్రాల వద్ద పీఎం2.5 రీడింగ్‌లు కనిపించకుండా పోయాయని ఖర్గే ఆరోపించారు. గత ఏడాది కాలుష్య పర్యవేక్షణ కేంద్రాల చుట్టూ నీటి ట్యాంకర్లతో నీటిని పిచికారీ చేసి కాలుష్య గణాంకాలను తగ్గించి చూపించారనే ఆరోపణలు వచ్చాయని గుర్తుచేశారు. ఈ ఏడాది కాలుష్యం గరిష్ఠ స్థాయికి చేరిన సమయంలో పీఎం2.5 వివరాలు అందుబాటులో లేకపోవడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత ప్రభుత్వ విభాగాల వివరణ



అవసరం.

కాలుష్యంతో వేలాది మరణాలు

వాయు కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ అధ్యయనం, సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ (సీఆర్‌ఈఏ) అంచనాలను ప్రస్తావిస్తూ.. 2023లో దిల్లీలో సూక్ష్మ ధూళి కణాల కాలుష్యంతో సంబంధం ఉన్న మరణాలు 17,188గా ఉన్నాయని పేర్కొన్నారు. ఇది ఆ ఏడాది నగరంలోని మొత్తం మరణాల్లో దాదాపు 15 శాతమని తెలిపారు. అలాగే 'స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయిర్-2024' నివేదిక ప్రకారం, 2021లో దేశవ్యాప్తంగా ఐదేళ్లలోపు వయసున్న 1,69,400 మంది చిన్నారుల మరణాలకు వాయు కాలుష్యం కారణమైందని ఖర్గే ప్రస్తావించారు. పీఎం2.5 కాలుష్యానికి గురికావడం వల్ల పిల్లల్లో ఊపిరితిత్తుల ఎదుగుదల దెబ్బతినడంతో పాటు మరణాల ముప్పు పెరుగుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయని అన్నారు.

కాలుష్య నివారణ నిధులు ఖర్చు చేయలేదా?

కాలుష్య నియంత్రణ కోసం కేటాయించిన నిధుల వినియోగంపైనా ఖర్గే ప్రశ్నలు సంధించారు. 2026 సెప్టెంబర్‌లో సమాచార హక్కు చట్టం కింద లభించిన వివరాల ప్రకారం.. దిల్లీలో పర్యావరణ పరిహార నిధుల నుంచి వసూలైన మొత్తంలో దాదాపు 60 శాతానికి సమానమైన రూ.1,154 కోట్లు ఖర్చు చేయకుండా మిగిలిపోయాయని ఆరోపించారు. జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం కింద 2025 డిసెంబర్ వరకు విడుదలైన నిధుల్లో దిల్లీ ప్రభుత్వం కేవలం 17 శాతం మాత్రమే వినియోగించుకుందని పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణకు నిధులు ఉన్నప్పటికీ వాటిని సక్రమంగా ఖర్చు చేయకపోవడం వల్లే సమస్య తీవ్రంగా కొనసాగుతోందని విమర్శించారు.

సుప్రీంకోర్టు ఆదేశాలపై ప్రస్తావన

దిల్లీలో కాలుష్య పరిస్థితులపై సుప్రీంకోర్టు కూడా ఆందోళన వ్యక్తం చేసిందని ఖర్గే తెలిపారు. బీజేపీ పాలిత దిల్లీ, హరియాణా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రభుత్వాలు కాలుష్య సమస్యను ఎదుర్కొనేందుకు తీసుకోబోయే చర్యలపై రెండు వారాల్లోగా సమగ్ర వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించినట్లు పేర్కొన్నారు.

దీపావళి తర్వాత మరింత తీవ్రం

దీపావళి పండుగ అనంతరం దిల్లీలో వాయు కాలుష్యం మరింత పెరిగింది. బాణసంచా కాల్చడం, పంజాబ్, హరియాణా వంటి పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగులబెట్టడం, వాహనాల పొగ, పరిశ్రమల ఉద్గారాలు, నిర్మాణ పనుల నుంచి వెలువడే ధూళి కాలుష్యానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. చలికాలంలో ఉష్ణోగ్రతలు తగ్గడం, గాలుల వేగం మందగించడం వల్ల కాలుష్య కారకాలు వాతావరణంలోనే నిలిచిపోతున్నాయి. దీంతో దిల్లీతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ పొగమంచు తరహా కాలుష్యం ఏర్పడుతోంది.

శాశ్వత పరిష్కారాలు కావాలి

ప్రతి ఏడాది అక్టోబర్ నుంచి ఫిబ్రవరి వరకు ఇదే పరిస్థితి పునరావృతమవుతోందని ఖర్గే విమర్శించారు. కాలుష్యం పెరిగినప్పుడు తాత్కాలిక చర్యలు ప్రకటించడం, ఆ తర్వాత ఒకరిపై మరొకరు నిందలు వేసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదన్నారు. కాలుష్య నియంత్రణ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని, వాహనాలు--పరిశ్రమల ఉద్గారాలను తగ్గించాలని, నిబంధనలను కఠినంగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. "స్వచ్ఛమైన గాలి ప్రజల ప్రాథమిక హక్కు. అది ప్రభుత్వం ప్రసాదించే ప్రత్యేక సౌకర్యం కాదు" అని ఖర్గే స్పష్టం చేశారు.

ప్రపంచ సంక్షోభాల్లో భారత్ వైపే చూపు

ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు, ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు అందరి దృష్టి భారత్‌పైనే ఉంటోందని బీజేపీ పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందని తెలిపింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో మోదీ ఫోన్‌లో మాట్లాడిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ మాట్లాడుతూ.. గత 12 ఏళ్లలో భారత ప్రతిష్ఠను మోదీ పెంచారని అన్నారు. ప్రపంచంలో ఏ సంక్షోభం తలెత్తినా, రెండు దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు ఏర్పడినా అంతర్జాతీయ సమాజం భారత్ వైపు చూస్తోందని చెప్పారు. జెలెన్‌స్కీతో తాజా సంభాషణ దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ భిన్నంగా స్పందించారు. అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ ఉన్న స్థానం దృష్ట్యా ఇలాంటి అంశాలపై చాలా జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. జెలెన్‌స్కీతో సోమవారం ఫోన్‌లో మాట్లాడిన వివరాలను మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారత్-ఉక్రెయిన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరువురు నేతలు నిర్ణయించినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం, మానవతా సమస్యలు, శాంతి ప్రయత్నాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. యుద్ధానికి శాంతియుత పరిష్కారం లభించేలా భారత్ అన్ని విధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు. మరోవైపు, అబుదాబిలో జరగనున్న శాంతి చర్చలకు ముందు తాజా పరిణామాలను మోదీకి వివరించినట్లు జెలెన్‌స్కీ తెలిపారు. చర్చల కోసం ఉక్రెయిన్ సిద్ధమవుతోందని చెప్పారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు రష్యా కూడా ముందుకు రావాలని కోరారు. యుద్ధాన్ని కొనసాగించడం కంటే ముగించడమే ముఖ్యమని మోదీ గతంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు చెప్పారని గుర్తుచేశారు.

బ్రిటీష్ కాలం నాటి మానవ అవశేషాలను భారత్‌కు అప్పగించిన ఆక్స్‌ఫర్డ్ మ్యూజియం!

బ్రిటిష్ వలస పాలన సమయంలో భారత్ నుంచి తీసుకెళ్లిన 39 మంది నాగా ప్రజల మానవ అవశేషాలను ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన పిట్ రివర్స్ మ్యూజియం సోమవారం వారి వారసులకు అప్పగించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈశాన్య భారతంలోని నాగాలాండ్ నుంచి 30 మంది బ్రిటన్‌కు వెళ్లారు. ఈ అప్పగింత చారిత్రక ఘట్టమని మ్యూజియం డైరెక్టర్ లారా వాన్ బ్రోఖోవెన్ పేర్కొన్నారు. ప్రధానంగా పుర్రెలతో కూడిన ఈ అవశేషాలను నాగాల సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించి, ఒకే స్మారక స్థలం వద్ద సమాధి చేయాలని గిరిజన నాయకులు నిర్ణయించారు. 19వ శతాబ్దంలో స్థాపించిన పిట్ రివర్స్ మ్యూజియంలో ప్రపంచంలోనే అతిపెద్ద నాగాల సంస్కృతికి సంబంధించిన వస్తు సేకరణ ఉంది. ఇందులో 6 వేలకు పైగా వస్తువులు ఉన్నాయి. 1910 నుంచి 1940 మధ్య కాలంలో నాగాలాండ్ నుంచి మానవ అవశేషాలను ఆక్స్‌ఫర్డ్‌కు తీసుకెళ్లారు. మానవ శాస్త్రవేత్తలుగా పనిచేసిన ఇద్దరు బ్రిటిష్ వలస పాలనాధికారులు వీటిలో ఎక్కువ భాగాన్ని సేకరించారు. అప్పట్లో కొన్ని వస్తువులను ప్రజల అంగీకారంతో కాకుండా, సైనిక దండయాత్రల సమయంలో బలవంతంగా స్వాధీనం చేసుకున్నట్లు మ్యూజియం వెబ్‌సైట్ పేర్కొంటోంది. ఈ అవశేషాల అప్పగింత ప్రక్రియ ఆరేళ్లపాటు కొనసాగిందని మ్యూజియం డైరెక్టర్ తెలిపారు. ఈ విషయంలో ఎన్నో అధికారిక అడ్డంకులను అధిగమించాల్సి వచ్చిందన్నారు. నాగాల ప్రతినిధులు గతేడాది కూడా బ్రిటన్‌ను సందర్శించి ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. అవశేషాల అప్పగింతపై ఇరు పక్షాలు అధికారిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. నాగాల నాయకుడు తెజావో విహిన్యునో మాట్లాడుతూ.. తమ పూర్వీకుల అవశేషాలను గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించి సమాధి చేస్తామని చెప్పారు. తమ భూమి నుంచి ఈ అవశేషాలను ఏ పరిస్థితుల్లో తీసుకెళ్లారో చెప్పడం కష్టమని, ఒక వ్యక్తి తన తండ్రి లేదా తాత పుర్రెను మరొకరికి బహుమతిగా ఇచ్చే అవకాశం లేదని వ్యాఖ్యానించారు. నాగాలు గతంలో శత్రువుల తలలను యుద్ధ విజయానికి గుర్తుగా తీసుకునే ఆచారం పాటించేవారు. గ్రామాల మధ్యలో తమ నాయకుల తలలను కూడా భద్రపరిచేవారని నాగాలాండ్‌కు చెందిన మానవ శాస్త్రవేత్త డాలీ కికోన్ తెలిపారు. తిరిగి అప్పగించిన అవశేషాల్లో ఒకటి గిరిజన నాయకుడిదని ఆమె వెల్లడించారు. పాశ్చాత్య దేశాల్లోని మ్యూజియంలు వలస పాలన కాలంలో ఇతర దేశాల నుంచి సేకరించిన వస్తువులు, ముఖ్యంగా మానవ అవశేషాల విషయంలో తమ విధానాలను పునఃపరిశీలిస్తున్నాయి. ఈ క్రమంలో కొన్ని సంస్థలు వాటిని మూల సమాజాలకు తిరిగి అప్పగిస్తున్నాయి. పిట్ రివర్స్ మ్యూజియం 2020లో మానవ అవశేషాలను ప్రదర్శన నుంచి తొలగించింది. అయినప్పటికీ మరో 2,700 అవశేషాలు ఇంకా నిల్వ ఉన్నాయని డైరెక్టర్ తెలిపారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అమెరికాలోని ఆదివాసీ సమాజాలకు కూడా ఈ మ్యూజియం గతంలో మానవ అవశేషాలను తిరిగి అప్పగించింది.

సముద్ర గర్భంలోకి భారత్ సాహసయాత్ర

సముద్రం ఒడ్డున నిలబడి చూస్తే కనిపించేది అలల హోరు మాత్రమే. కానీ ఆ నీలి నీటి పొరల కింద వేల మీటర్ల లోతులో ఓ అద్భుత ప్రపంచం దాగి ఉంది. అక్కడ వెలుతురు ఉండదు.. మనిషి ఊహించలేనంత ఒత్తిడి ఉంటుంది. అయినా ఆ చీకటి అగాధంలోనూ జీవులు మనుగడ సాగిస్తున్నాయి. అలాంటి అంతుచిక్కని సముద్ర గర్భంలోకి మనుషులను పంపేందుకు భారత్ ఓ సాహసోపేత ప్రయోగానికి సిద్ధమవుతోంది. అదే 'మత్స్య-6000'.

ముగ్గురికి సురక్షిత ప్రయాణం

చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఓటీ) ఈ జలాంతర్గామిని అభివృద్ధి చేస్తోంది. కేంద్ర భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సాగుతున్న సముద్రయాన్ ప్రాజెక్టులో ఇది కీలక భాగం. 6,000 మీటర్ల లోతు వరకు ముగ్గురు వ్యక్తులను తీసుకెళ్లేలా దీన్ని రూపొందిస్తున్నారు. ప్రయాణికుల కోసం 2.26 మీటర్ల వ్యాసంతో, 80 మిల్లీమీటర్ల మందంతో టైటానియం మిశ్రమ లోహంతో గోళాకార గదిని తయారు చేస్తున్నారు. సముద్ర గర్భంలో దాదాపు 600 బార్‌ల ఒత్తిడిని తట్టుకునేలా దీన్ని నిర్మిస్తున్నారు. ఈ కీలక గది అభివృద్ధిలో ఇస్రో కూడా భాగస్వామిగా ఉంది.

ప్రాణరక్షణకు పటిష్ఠ ఏర్పాట్లు

లోతైన సముద్రంలో ప్రయాణం అంటే కేవలం జలాంతర్గామిని కిందికి పంపడం మాత్రమే కాదు. లోపల ఉన్నవారికి నిరంతరం ఆక్సిజన్ అందించడం, బయట పరిస్థితులతో సమాచార సంబంధాలు కొనసాగించడం, దిశను గుర్తించడం, విద్యుత్ సరఫరా చేయడం వంటి అంశాలు అత్యంత కీలకం. అందుకే మత్స్య-6000లో జీవనాధార వ్యవస్థలు, నీటి అడుగున సమాచార వ్యవస్థ, నావిగేషన్, బ్యాటరీలు, అత్యవసర పరిస్థితుల్లో బయటపడే సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. సాధారణంగా 12 గంటలపాటు పనిచేసేలా దీన్ని రూపొందించగా.. అత్యవసర పరిస్థితుల్లో 96 గంటల వరకు ప్రాణాలను కాపాడేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. తమిళనాడులోని కట్టుపల్లి వద్ద నవంబర్ 6న మానవ రహిత పరీక్షలు నిర్వహించారు. 2028 నాటికి తొలి మానవ సహిత లోతైన సముద్ర యాత్ర చేపట్టాలన్నది భారత్ లక్ష్యం.

అగాధంలో దాగిన సంపద.. జీవ వైవిధ్యం

మత్స్య-6000 ప్రయాణం శాస్త్రవేత్తలకు సముద్ర గర్భాన్ని దగ్గరగా అధ్యయనం చేసే అవకాశం కల్పించనుంది. అక్కడ సూర్యరశ్మి లేకపోయినా కాంతిని వెలువరించే జీవులు ఉన్నాయి. సముద్రం అడుగున వేడి నీటిని విడుదల చేసే హైడ్రోథర్మల్ వెంట్ల సమీపంలో సూక్ష్మజీవులు నివసిస్తాయి. ఇవి సూర్యరశ్మిపై కాకుండా రసాయన చర్యల ద్వారా లభించే శక్తితో జీవిస్తాయి. మరోవైపు సముద్రపు అడుగున మాంగనీస్, నికెల్, కోబాల్ట్, రాగి వంటి విలువైన ఖనిజాలు ఉన్నాయి. బ్యాటరీలు, ఎలక్ట్రానిక్స్, ఉక్కు, స్వచ్ఛ ఇంధన రంగాల్లో వీటిని ఉపయోగిస్తారు. ఈ ప్రాంతాల్లో జీవుల మనుగడ, ఖనిజ నిక్షేపాల స్వభావం తెలుసుకోవడం భవిష్యత్తు పరిశోధనలకు కీలకం కానుంది. మంచుతో కప్పబడిన యూరోపా వంటి గ్రహాల ఉపగ్రహాల్లో జీవం ఉండే అవకాశాలపై అధ్యయనాలకూ ఈ పరిశోధనలు ఉపయోగపడవచ్చు.

అంతర్జాతీయ రేసులో భారత్

లోతైన సముద్ర పరిశోధనల్లో ఇప్పటికే అమెరికా, చైనా, రష్యా, ఫ్రాన్స్, జపాన్ వంటి దేశాలు ముందున్నాయి. అమెరికాకు 'ఆల్విన్', చైనాకు 'ఫెండౌజే', ఫ్రాన్స్‌కు 'నాటిల్' వంటి జలాంతర్గాములు ఉన్నాయి. చైనా జలాంతర్గామి 10 వేల మీటర్లకు మించిన లోతుకు వెళ్లగలదు. ఫ్రాన్స్ నాటిల్ 6 వేల మీటర్ల లోతు వరకు ప్రయాణించగలదు. భారత శాస్త్రవేత్తలు 2025 ఆగస్టులో అట్లాంటిక్ మహాసముద్రంలో ఫ్రాన్స్ నాటిల్ ద్వారా 5 వేల మీటర్ల లోతు వరకు వెళ్లి పరిశోధనల్లో పాల్గొన్నారు. మరోవైపు మధ్య హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఖనిజ నిక్షేపాల అన్వేషణ కూడా కొనసాగుతోంది. సముద్ర అడుగున ఖనిజాలను సేకరించే వ్యవస్థ కదలికలు, విద్యుత్ సామర్థ్యాలను 2021లో 5,270 మీటర్ల లోతులో పరీక్షించారు.

మోదీతో పెద్దగా పరిచయం లేదు.. ఎదురుపడినా కళ్లలోకి చూడరు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకు వ్యక్తిగతంగా పెద్దగా పరిచయం లేదని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ వెల్లడించారు. అధికారిక కార్యక్రమాల్లో ఎదురుపడినప్పుడు పరస్పరం మర్యాదపూర్వకంగా నమస్కరించుకోవడం మినహా పెద్దగా సంభాషణ ఉండదని తెలిపారు. కొన్నిసార్లు మోదీ ఎదురుపడినప్పుడు నమస్కారం చేసినా తన కళ్లలోకి చూడకుండా పక్కకు చూస్తారని పేర్కొన్నారు. 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పేరుతో హార్పర్‌కాలిన్స్ ఇండియా ప్రచురించిన తన పుస్తకంలో ఈ విషయాలను ప్రస్తావించారు. మంగళవారం మార్కెట్‌లోకి వచ్చిన ఈ పుస్తకంలో మోదీతో తన పరిచయం, దేశంపై ఇద్దరి దృక్పథాలు, రాజీవ్ గాంధీ హత్యకు సంబంధించిన వ్యక్తిగత జ్ఞాపకాలను వివరించారు.



మోదీతో మర్యాదపూర్వక పలకరింపులే!

పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత స్పీకర్ ఛాంబర్‌లో వివిధ పార్టీల నేతలు కలుసుకోవడం ఆనవాయితీగా ఉంటుందని సోనియా గుర్తుచేశారు. అలాంటి సందర్భాల్లో మోదీ ఎదురుపడితే ఇద్దరం మర్యాదపూర్వకంగా నమస్కరించుకుంటామని తెలిపారు. గతంలో భిన్న రాజకీయ పార్టీలకు చెందిన నేతల మధ్య కూడా స్నేహపూర్వక సంబంధాలు ఉండేవని, ప్రస్తుతం అలాంటి వాతావరణం కనిపించడం లేదని అభిప్రాయపడ్డారు. తాను ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత తిరిగి వచ్చిన సందర్భాల్లో మోదీ ఆరోగ్యం గురించి అడిగేవారని, తాను బాగున్నానని సమాధానం చెప్పేదాన్నని పేర్కొన్నారు. పుట్టినరోజు, నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్న సందర్భాలు ఉన్నాయని, అయితే అంతకుమించి తమ మధ్య సంభాషణ జరగలేదని వివరించారు.

భారత్‌పై ఇద్దరి దృక్పథాలు వేర్వేరు

తన రాజకీయ ప్రయాణం, మోదీ రాజకీయ ప్రయాణం పూర్తిగా భిన్నమైన మార్గాల్లో సాగాయని సోనియా పేర్కొన్నారు. తన దృష్టిలో భారత్ అంటే అనేక జాతులు, భాషలు, సంస్కృతులు, మతాలకు చెందిన ప్రజలు కలిసిమెలిసి జీవించే సమాజమని వివరించారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలే తన ఆలోచనలకు పునాదులని తెలిపారు. మోదీ దేశంపై కలిగిన దృక్పథం మాత్రం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు, ఆయన వ్యక్తిగత అనుభవాల ప్రభావంతో రూపుదిద్దుకుందని అభిప్రాయపడ్డారు. అందులో ఒక మతం, సంస్కృతికి అధిక ప్రాధాన్యం ఇచ్చే భావజాలం కనిపిస్తుందని విమర్శించారు. భారతదేశం సమ్మిళితత్వం, లౌకికవాదం, సామాజిక న్యాయానికి ప్రతీకగా ఉండాలని తన అభిప్రాయాన్ని పుస్తకంలో వెల్లడించారు.

పార్లమెంట్‌లో మోదీ భాషపై విమర్శలు

పార్లమెంట్‌లో ప్రసంగించే సమయంలోనూ ప్రధాని మోదీ కొన్నిసార్లు బహిరంగ సభల్లో ఉపయోగించే కఠినమైన భాషనే వినియోగిస్తున్నారని సోనియా విమర్శించారు. ప్రతిపక్షాలపై తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో పాటు, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై బీజేపీ వైఖరిని కూడా ప్రస్తావించారు. 'కాంగ్రెస్ రహిత భారత్' అనే బీజేపీ నినాదం వెనుక కాంగ్రెస్ పార్టీ విధానాలు, సిద్ధాంతాలపై వ్యతిరేకత ఉందని పేర్కొన్నారు. ఈ వైఖరికి ఆర్ఎస్ఎస్ భావజాలమే కారణమని తాను భావిస్తున్నట్లు రాశారు. హిందూ సంప్రదాయంలో భిన్నమైన విశ్వాసాలు, ఆచారాలు, ఆలోచనలకు స్థానం ఉందని, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నుంచి అలాంటి విశాల దృక్పథాన్ని నేర్చుకున్నానని వివరించారు.

రాజీవ్ భద్రతపై రాహుల్ ముందే ఆందోళన

1991 మే 21న తమిళనాడులోని శ్రీపెరంబుదూర్‌లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకు గురైన ఘటనను సోనియా తన పుస్తకంలో గుర్తుచేసుకున్నారు. రాజీవ్ గాంధీతో కలిసి పర్యటనలో ఉన్న సమయంలో ఆయన భద్రతపై రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో మార్పులు చేయకపోతే తండ్రి అంత్యక్రియల కోసం తిరిగి రావాల్సి వస్తుందని రాహుల్ చెప్పినట్లు సోనియా రాశారు. ఆ మాటలు జరిగిన రెండు నెలలకే రాజీవ్ హత్యకు గురవడం తమ కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచిందని పేర్కొన్నారు. రాజీవ్ మరణవార్తను ఓ స్నేహితుడు రాహుల్‌కు ఫోన్‌లో తెలియజేసినట్లు గుర్తుచేసుకున్నారు. 'చెడు వార్త ఉంది' అని చెప్పగానే.. 'నాన్న చనిపోయారు కదా?' అని రాహుల్ వెంటనే అడిగినట్లు వివరించారు. అనంతరం దిల్లీకి చేరుకున్న రాహుల్.. తండ్రి పార్థివదేహం వద్ద కదలకుండా నిలబడిపోయారని భావోద్వేగంగా రాశారు.

ఎస్పీజీ భద్రత తొలగింపుపై ప్రశ్నలు

రాజీవ్ గాంధీ హత్యకు ఏడాదికి పైగా ముందు ఆయనకు కల్పించిన ప్రత్యేక రక్షణ దళం (ఎస్పీజీ) భద్రతను అప్పటి వీపీ సింగ్ ప్రభుత్వం ఉపసంహరించిందని సోనియా పుస్తకంలో ప్రస్తావించారు. అంతకుముందు జరిగిన సమావేశంలో కొత్తగా ఏదైనా ముప్పు ఉన్నట్లు గుర్తిస్తే తప్ప ఎస్పీజీ భద్రత కొనసాగించాలని నిర్ణయించినప్పటికీ, అలాంటి సమీక్ష జరగకుండానే మరుసటి నెలలో భద్రతను తొలగించారని ఆరోపించారు. ప్రత్యేక శిక్షణ పొందిన భద్రతా సిబ్బంది స్థానంలో స్థానిక పోలీసుల రక్షణ మాత్రమే మిగిలిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయం రాజీవ్ భద్రతపై ఎలాంటి ప్రభావం చూపిందన్న అంశాన్ని పుస్తకంలో ప్రస్తావించినట్లు తెలిపారు.

ప్రియాంక చెప్పిన వార్తతో కుప్పకూలిన సోనియా

1991 మే 21న తనకు సాధారణ రోజుగానే ప్రారంభమైందని సోనియా గుర్తుచేసుకున్నారు. రాజీవ్ ఇంట్లో లేని సమయంలో ఆయన పడుకునే మంచం వైపు చూసి ఓదార్పు పొందేదాన్నని రాశారు. మరోవైపు ప్రియాంక స్నేహితురాలి పుట్టినరోజు వేడుకకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. రాహుల్ అప్పట్లో అమెరికాలోని కళాశాలలో చదువుకుంటున్నారు. ఇంతలో ప్రియాంక వేగంగా తన గదిలోకి వచ్చారని, ఆమె ముఖం పాలిపోయి, శ్వాస వేగంగా ఉందని సోనియా వివరించారు. బాంబు పేలుడు జరిగిందని, పలువురు చనిపోయారని, వెంటనే మద్రాసుకు వెళ్లేందుకు సిద్ధం కావాలని ప్రియాంక చెప్పినట్లు గుర్తుచేసుకున్నారు. మొదట ఆమె మాటలు తనకు అర్థం కాలేదని, కానీ ప్రియాంక గొంతులోని భయం పరిస్థితి తీవ్రతను తెలియజేసిందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీకి ఏమైందో తెలుసుకునేందుకు పార్టీ నాయకులు, సన్నిహితులకు ఫోన్లు చేసినట్లు తెలిపారు. చివరకు జార్జ్‌తో మాట్లాడినప్పుడు రాజీవ్ ఇక లేరనే చేదు నిజం తెలిసిందని రాశారు. ఆ వార్త విన్న వెంటనే ప్రియాంకను పట్టుకుని విలపించానని, 'నేను ఆయనతో వెళ్లాల్సింది.. ఎందుకు వెళ్లలేదు?' అని పదేపదే అన్నానని గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో తన ప్రపంచమంతా చీకటిగా మారిపోయినట్లు అనిపించిందని భావోద్వేగంగా వివరించారు.

ప్రియాంకే కుటుంబానికి ధైర్యం

రాజీవ్ మరణవార్త తెలిసిన తర్వాత ఇంట్లోని సిబ్బంది కన్నీరుమున్నీరుగా విలపించారని సోనియా పేర్కొన్నారు. తాను తీవ్ర దిగ్భ్రాంతితో నిలబడలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ప్రియాంక తనను పట్టుకుని గదిలోకి తీసుకెళ్లి కూర్చోబెట్టారని చెప్పారు. తాను బాధలో కుంగిపోయినప్పటికీ ప్రియాంక మాత్రం ధైర్యంగా వ్యవహరించారని, తన ముందు ఒక్కసారి కూడా కన్నీరు పెట్టుకోలేదని రాశారు. రాజీవ్ పార్థివదేహాన్ని తీసుకొచ్చే విమానంలో తాము కూడా వెళ్లేందుకు అనుమతించాలని ఆమె పట్టుబట్టారని, అవసరమైతే సొంత ఏర్పాట్లు చేసుకుంటామని స్పష్టం చేశారని గుర్తుచేసుకున్నారు.

నేత్రదానం చేయాలన్న రాజీవ్ కోరిక

రాజీవ్ పార్థివదేహాన్ని దిల్లీలోని ఎయిమ్స్‌కు తీసుకొచ్చిన తర్వాత ఆయనను చూడాలనే బలమైన కోరిక కలిగిందని సోనియా తెలిపారు. ఆ సమయంలో రాజీవ్ తన కళ్లను దానం చేయాలని నిర్ణయించుకున్న విషయం గుర్తొచ్చిందన్నారు. ఈ విషయాన్ని కుటుంబ వైద్యుడికి తెలియజేయాలని ప్రయత్నించగా, పేలుడు తీవ్రత కారణంగా ఆయన కళ్లను కాపాడటం సాధ్యం కాలేదని వైద్యుడు చెప్పినట్లు పేర్కొన్నారు. ఆ సమాధానం తనను మరింత కుంగదీసిందని పుస్తకంలో భావోద్వేగంగా వివరించారు.

పీఠాల కోసం కూటమి నేతల పోటాపోటీ!

-మొదటిపేజీ తరువాయి

పదవుల పంపకాలపై చర్చలు

జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పదవుల పంపిణీపై టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఏ పార్టీకి ఎన్ని పదవులు ఇవ్వాలి? ఏయే జిల్లాలను ఏ పార్టీకి కేటాయించాలి? అనే అంశాలపై ఇంకా తుది నిర్ణయం వెలువడలేదు. ప్రాథమికంగా ఒక అవగాహనకు వచ్చిన తర్వాత కూడా కొన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కూటమి పార్టీల మధ్య అధికారిక ప్రకటన వెలువడకపోవడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. కొన్ని జిల్లాల్లో ఒకరి పేరు దాదాపు ఖరారైనట్లు ప్రచారం జరుగుతుండగా, మరికొన్ని జిల్లాల్లో ముగ్గురు, నలుగురు నేతలు పోటీలో ఉన్నారు.

శ్రీకాకుళం, విజయనగరంలో ఆసక్తికర పోటీ

శ్రీకాకుళం జిల్లాలో జనసేన నుంచి సుడా ఛైర్మన్ కొరికాన రవికుమార్ భార్య భవాని (ఎల్.ఎన్.పేట) ఛైర్‌పర్సన్ పదవిని ఆశిస్తున్నారు. ఏ కారణంతోనైనా జనసేనకు అవకాశం దక్కకపోతే టీడీపీ నుంచి తమ్మినేని సుజాత (ఆమదాలవలస), బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు భార్య త్రివేణి (హిరమండలం) పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. విజయనగరం జిల్లాలో మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు కుమార్తె చంద్రకళ (పూసపాటిరేగ), మజ్జి శ్రీనివాస్ కుమార్తె సిరిసహస్ర (తెర్లాం) పోటీలో ఉన్నారు. 2024 ఎన్నికల్లో జనసేనతో పొత్తులో భాగంగా నెల్లిమర్ల టికెట్‌ను వదులుకున్నానని, తన కుమార్తెకు ఛైర్‌పర్సన్ అవకాశం కల్పించాలని బంగార్రాజు కోరుతున్నట్లు సమాచారం.

ఉత్తరాంధ్రలో ఆశావహుల ప్రయత్నాలు

పార్వతీపురం మన్యం జిల్లాలో టీడీపీ నుంచి మాజీ ఎంపీ ప్రదీప్ చంద్రదేవ్ కుమారుడు వీరేశ్‌చంద్రదేవ్ (కురుపాం) పేరు ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. కేంద్ర మాజీ మంత్రి కిశోర్‌చంద్రదేవ్ ఆయనకు పెదనాన్న అవుతారు. విశాఖపట్నం జిల్లాలో టీడీపీ నుంచి మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు భార్య అలివేణి (భీమిలి) పదవిని ఆశిస్తున్నారు. 2024 ఎన్నికలకు ముందు వెంకటప్పడు వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరారు. సుఖవాసి అజయ్ (పెందుర్తి) పేరు కూడా రేసులో వినిపిస్తోంది. అనకాపల్లి జిల్లాలో టీడీపీ నుంచి కిలపర్తి రాజేశ్వరి (దేవరాపల్లి) ఆశావహుల్లో ఉన్నారు. ఆమె మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు భార్య. జనసేన నుంచి సేనాపతి రత్నం (రాంబిల్లి), పోతల భవాని (బుచ్చయ్యపేట) ప్రయత్నాలు చేస్తున్నారు.

గోదావరి జిల్లాల్లోనూ తీవ్ర పోటీ

కాకినాడ జిల్లాలో మాజీ ఎమ్మెల్యే, కాకినాడ రూరల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పిల్లి అనంతలక్ష్మి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జనసేన నుంచి బుర్రా దివ్య సునీతారాజ్ (పెద్దాపురం) పదవిని ఆశిస్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు కుమార్తె, రాజోలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి అమూల్య (మామిడికుదురు), వీరసత్యకుమారి (ఐ.పోలవరం) పోటీలో ఉన్నారు. వీరసత్యకుమారి గతంలో కేసనకుర్రు పంచాయతీకి రెండుసార్లు సర్పంచ్‌గా పనిచేశారు. గతంలో ముమ్మిడివరం అసెంబ్లీ టికెట్ చివరి నిమిషంలో చేజారడంతో ఇప్పుడు జడ్పీ ఛైర్‌పర్సన్ పదవిపై ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి (అడ్డతీగల), తీగల ప్రభ (గంగవరం), గొర్లె అమ్మాజీ (వై.రామవరం) పేర్లు వినిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి తీగల ప్రభకు మద్దతు ఇస్తుండగా, పార్టీ నాయకత్వం వంతల రాజేశ్వరి వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.

చింతమనేని కుమార్తె పేరు ముందంజలో



తూర్పుగోదావరి జిల్లాలో జడ్పీ ఛైర్‌పర్సన్ పదవి జనసేనకు దాదాపు ఖరారైనట్లు ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ నాయకుడు రత్నం అయ్యప్ప భార్య మహేశ్వరిదేవి పేరు పరిశీలనలో ఉంది. పశ్చిమగోదావరి జిల్లాలో మొదటి నుంచీ టీడీపీలో కొనసాగుతున్న ఇందుకూరి రామకృష్ణరాజు (గణపవరం) పదవిని ఆశిస్తున్నారు. ఏలూరు జిల్లాలో పెదవేగి నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కుమార్తె నవ్యశ్రీ పేరు ముందంజలో ఉంది. ఆమె దిల్లీ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రంలో పీజీ చేశారు.

ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో పోటీ

ఎన్టీఆర్ జిల్లాలో టీడీపీ నుంచి కోట పుల్లమ్మ (గంపలగూడెం) పేరు ముందంజలో ఉన్నట్లు సమాచారం. ఎంటెక్ చదివిన ఆమె గతంలో గంపలగూడెం సర్పంచ్‌గా పనిచేశారు. గంపలగూడెం జడ్పీటీసీ స్థానం జనరల్ మహిళకు రిజర్వు కావడంతో ఆమెను అక్కడి నుంచి పోటీ చేయించినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఆమె తండ్రి కోట లక్ష్మయ్య గతంలో సర్పంచ్‌గా పనిచేశారు. జిల్లేపల్లి సుధీర్‌బాబు (పెనుగంచిప్రోలు) కూడా ఛైర్‌పర్సన్ పదవిని ఆశిస్తున్నారు. బీఈడీ చదివిన ఆయన గతంలో పెనుగంచిప్రోలు సర్పంచ్‌గా పనిచేశారు. కృష్ణా జిల్లాలో టీడీపీ నుంచి విక్కుర్తి జయలక్ష్మి (అవనిగడ్డ), దండపూడి పూజిత (కంకిపాడు), ప్రవళి (పమిడిముక్కల) పోటీలో ఉన్నారు. జయలక్ష్మి అవనిగడ్డ టీడీపీ ఇన్‌ఛార్జి విక్కుర్తి శ్రీనివాస్ భార్య. పూజిత భర్త దండమూడి చౌదరిపై వైఎస్సార్‌సీపీ హయాంలో 20కి పైగా కేసులు నమోదయ్యాయని సమాచారం. తాతినేని ప్రవళి న్యాయవాదిగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఆశలు

గుంటూరు జిల్లాలో టీడీపీ నుంచి దారా అరుణ (వట్టిచెరుకూరు), దొప్పల ఉషాకిరణ్మయి (పెదనందిపాడు) ఛైర్‌పర్సన్ పదవికి పోటీపడుతున్నారు. పల్నాడు జిల్లాలో జనసేన నుంచి బొర్రా అనిత (ముప్పాళ్ల) ఆశావహుల్లో ముందున్నారు. బాపట్ల జిల్లాలో టీడీపీ నుంచి పూషడపు రోహిణి (చెరుకుపల్లి), కొనసాని రమాదేవి (నిజాంపట్నం) పోటీలో ఉన్నారు. ప్రకాశం జిల్లాలో వలేటివారిపాలెం జడ్పీటీసీ సభ్యుడు కోరుకొండ అంజిబాబు పేరు పరిశీలనలో ఉంది.

మార్కాపురంలో రామిరెడ్డి పేరు దాదాపు ఖరారు?

మార్కాపురం జిల్లాలో దోర్నాల జడ్పీటీసీ సభ్యుడిగా గెలిచిన కందుల రామిరెడ్డి పేరు దాదాపు ఖరారైనట్లు పార్టీ వర్గాల సమాచారం. నెల్లూరు జిల్లాలో టీడీపీ నుంచి కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి (ఇందుకూరుపేట), ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి (దుత్తలూరు) పోటీలో ఉన్నారు. తిరుపతి జిల్లాలో టీడీపీ నుంచి సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హేమలత, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి కుమార్తె చేతన (శ్రీకాళహస్తి) ఛైర్‌పర్సన్ పదవిని ఆశిస్తున్నారు.

అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పోటీ

అనంతపురం జిల్లాలో గార్లదిన్నె జడ్పీటీసీ సభ్యుడు గంజే నాగరాజుకు ఛైర్‌పర్సన్ పదవి ఖరారు కావచ్చని ప్రచారం జరుగుతోంది. పోలింగ్‌కు ముందు పలువురి పేర్లు వినిపించినా, ఫలితాల తర్వాత ఆయన పేరు మాత్రమే ప్రధానంగా వినిపిస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కర్నూలు జిల్లాలో టీడీపీ నుంచి గతంలో మంత్రాలయం ఎమ్మెల్యే టికెట్ ఆశించిన ఉలిగయ్య (కౌతాళం) పేరు బలంగా వినిపిస్తోంది. శంకరమ్మ (ఆదోని-2), డాక్టర్ షేక్ సాదికా (దేవనకొండ), జ్ఞానేశ్ (కోసిగి), గీతాకుమారి (తుగ్గలి) కూడా ప్రయత్నాలు చేస్తున్నారు.

నంద్యాల, శ్రీసత్యసాయి జిల్లాల్లోనూ ఉత్కంఠ

నంద్యాల జిల్లాలో వెలుగోడు నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన రమణారెడ్డి పేరు వినిపిస్తోంది. శ్రీకాంత్‌రెడ్డి (సిరివెళ్ల), రాజశేఖరరెడ్డి (ఆళ్లగడ్డ) కూడా పోటీలో ఉన్నారు.

శ్రీసత్యసాయి జిల్లాలో జనసేన నుంచి చిలకం మధుసూదన్‌రెడ్డి (పుట్టపర్తి) పేరు దాదాపు ఖరారైనట్లు ప్రచారం జరుగుతోంది. చివరి నిమిషంలో మార్పులు జరిగితే టీడీపీ నుంచి పరిటాల శ్రీరామ్ (నల్లచెరువు)కు అవకాశం దక్కవచ్చని తెలుస్తోంది.

కడపలో బీజేపీకి ఛాన్స్?

కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవిని బీజేపీకి కేటాయించాలని కూటమి నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఆ పార్టీ నుంచి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్న కుమారుడు రాజశేఖర్‌రెడ్డి పేరు రేసులో ఉంది.

బీజేపీకి మరో జిల్లాను కేటాయిస్తే, కడపలో టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి (వీరపనేనిపల్లె), భారతి (పులివెందుల) పేర్లు పరిశీలనలోకి వచ్చే అవకాశముంది.

అన్నమయ్య, చిత్తూరులో చివరి దశ ప్రయత్నాలు

అన్నమయ్య జిల్లాలో గాలివీడు నుంచి జడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికైన టీడీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌బాబు పేరు బలంగా వినిపిస్తోంది. ఆయన మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడి కుమారుడు. చిత్తూరు జిల్లాలో టీడీపీ నుంచి శైలజా తేజోమూర్తి (పూతలపట్టు) పేరు దాదాపు ఖరారైనట్లు ప్రచారం జరుగుతోంది. మమతశ్రీ (గుడిపాల), సుచిత్ర జయప్రకాశ్ (బంగారుపాళ్యం), జాహ్నవి బాబు (పాలసముద్రం) కూడా ఛైర్‌పర్సన్ పదవిని ఆశిస్తున్నారు.

20న తేలనున్న ఉత్కంఠకు తెర

1జడ్పీ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ పదవుల కోసం కూటమి నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తుండటంతో జిల్లాల్లో రాజకీయ వేడి పెరిగింది. పార్టీల మధ్య సీట్ల పంపకాలపై తుది నిర్ణయం వెలువడిన తర్వాత ఆశావహుల భవితవ్యం తేలనుంది. ఈ నెల 20న జరిగే ఎన్నికలతో ఏ జిల్లాలో ఎవరు పీఠాన్ని అధిష్ఠిస్తారన్న ఉత్కంఠకు తెరపడనుంది.

బేసిక్ స్కూల్లో ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు



పెంటపాడు నవంబర్ 10 (మీ వార్త ప్రతినిధి) భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకల సందర్భంగా పెంటపాడు మండలంలోని పెంటపాడు ప్రభుత్వ పోస్ట్ పేస్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతల వివరాలను క్రింది ఈ రకంగా తెలపడం జరిగింది.

1. వక్తృత్వ పోటీ (ఎలోక్యూషన్)
- 1వ స్థానం: ఎస్. కోమలి సత్య శ్రీ, జడ్.పి.హెచ్.ఎస్, కె. పెంటపాడు
- 2వ స్థానం: కె. రమణి, జడ్.పి.హెచ్.ఎస్, దత్తపర్రు
- 3వ స్థానం: ఆర్.వి.ఎస్.ఎస్. రుష్మిత, జి.పి.బి.ఎస్, పెంటపాడు

2. వ్యాసరచన పోటీ (ఎస్సే రైటింగ్)
- 1వ స్థానం: ఎస్. లక్ష్మీ లావణ్య, జడ్.పి.హెచ్.ఎస్, దర్శిపర్రు
- 2వ స్థానం: ఎన్. శ్రీ వెన్నెల, జడ్.పి.హెచ్.ఎస్, కె. పెంటపాడు
- 3వ స్థానం: బి. షణ్ముఖ శ్రీనివాస్, జి.పి.బి.ఎస్, పెంటపాడు

3. క్విజ్ పోటీ
- 1వ స్థానం: ఎస్. కోమలి సత్య శ్రీ, జడ్.పి.హెచ్.ఎస్, కె. పెంటపాడు
- 2వ స్థానం: ఎస్. ఎల్. కావ్య, జడ్.పి.హెచ్.ఎస్, పశ్చిమ విప్పర్రు
- 3వ స్థానం: ఎన్. శ్రీ వెన్నెల, జడ్.పి.హెచ్.ఎస్, కె. పెంటపాడు

ఎం.ఎస్.ఎన్.వి. ప్రసాద్, ఎస్.ఏ. తెలుగు, జి.పి.బి.ఎస్. పెంటపాడు
వి. శ్రీనివాస్ కుమార్, ఎస్.ఏ. ఇంగ్లీష్, జి.పి.బి.ఎస్. పెంటపాడు నిర్వేతలుగా వ్యవహరించారు.

తుపాను పోయినా తీరని వరద కష్టాలు

మురసు పోయింది, వర్షాలు ఆగిపోయాయి, గోదావరి జిల్లాల ప్రజలకు వరద కష్టాలు మాత్రం పోవట్లేదు. ఎర్ర కాలువ, గోస్తాని డ్రెయిన్ ఉద్ధృతికి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రోడ్లు తెగిపోయాయి, పంటలు మునిగిపోయాయి. దీంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వందల ఎకరాల్లో పంట నష్టం : పశ్చిమ గోదావరి జిల్లాలో గోస్తాని డ్రెయిన్ ఉప్పొంగి ప్రవహిస్తోంది. పెనుమంట్ర మండలం సోమరాజు ఇల్లిందపర్రు గ్రామంలోని పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. సుమారు 15 వందల ఎకరాల్లోని వరి పంట మునిగిపోయింది. గత ఆరు రోజులుగా పొలాల్లో నీరు నిలిచిపోయి పంట కుళ్లిపోతుంది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టామని వరద నిండా ముంచేసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోస్తాని డ్రెయిన్ ఉద్ధృతికి పెనుమంట్ర మండలం జుత్తిగలోని శ్రీ ఉమా వాసుకి రవి సోమేశ్వర స్వామి దేవస్థానం ముంపునకు గురైంది. ఉప ఆలయాలు కూడా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దేవస్థాన ప్రాంగణంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం చుట్టూ మోకాలి లోతు నీరు చేరింది. మరోవైపు కార్తిక మాసంలో భక్తులు దీపాలు వదిలే ఆలయం పక్కన చెరువు కూడా వరదతో ఉగ్రరూపం దాల్చింది. దీపాలు వదిలేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వరద నీటిలోనే బస్టాండ్

ఎర్రకాలువ ఉద్ధృతితో వయ్యేరు ఉప్పొంగి ప్రవహిస్తోంది. తణుకు మండలం దువ్వ -- ముద్దాపురం రహదారి తెగిపోయింది. పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పంట పొలాలు పూర్తిగా మునిగిపోయాయి. వర్షాలు ఆగిపోయి వారం దాటినా తణుకు ఆర్టీసీ బస్టాండ్, డిపో ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. ప్రయాణికులు లోపలికెళ్లే వీలు లేకపోవడంతో బస్టాండ్ ముందున్న రహదారిపైనే బస్సులు ఆపుతున్నారు. ప్రయాణికులు వేచి ఉండేందుకు ఫ్లై ఓవర్ కింద బెంచీలు ఏర్పాటు చేశారు. పట్టణంలో ఎగువ నుంచి వచ్చే వరద దిగువన ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో చేరింది. బస్టాండ్‌కు దిగున ఉన్న మురుగు కాలువలు నిండిపోయాయి. నీరు వెళ్లే మార్గం లేదు.

అర్నబ్ తుపానుతో భారీ నష్టం



అమరావతి: అర్నబ్, మురసు తుపాన్ల కారణంగా దెబ్బతిన్న పంటల నష్టాల నమోదును వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. అర్హులైన ఒక్క రైతు కూడా నష్టపరిహారం అందకుండా మిగిలిపోకూడదని స్పష్టం చేశారు. రెండు తుపాన్ల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 4,61,194 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. అర్నబ్ తుపాను కారణంగా 3,27,843 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి. ఈ ప్రభావంతో 5,23,136 మంది రైతులు నష్టపోయారు. పంటలకు మొత్తం రూ.2,392.84 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. మురసు తుపాను కారణంగా 1,33,351 హెక్టార్లలో పంటలు దెబ్బతినగా, 1,86,269 మంది రైతులపై ప్రభావం పడినట్లు తెలిపారు.

ఉద్యాన పంటల నష్టాల నమోదులో జాప్యం

రెండు తుపాన్ల కారణంగా కలిపి 29,960 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. అర్నబ్ తుపాను వల్ల జరిగిన ఉద్యాన పంటల నష్టాల నమోదు 99.24 శాతం పూర్తయింది. అయితే మురసు తుపాను నష్టాల నమోదు మాత్రం 32.77 శాతమే పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ పురోగతిపై మంత్రి అచ్చెన్నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. మురసు తుపాను వల్ల జరిగిన పంట నష్టాల నమోదును తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత ఉంటే వెంటనే భర్తీ చేసి, నష్టపోయిన ప్రతి రైతును గుర్తించాలని సూచించారు. నష్టాల నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే అర్హులైన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

సామాన్యుడికి గుడ్‌న్యూస్

రేషన్ దుకాణాల్లో సబ్సిడీపై కందిపప్పు, పామాయిల్

ప్రైవేటు మార్కెట్లో ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసరాల ధరలకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. పండుగల సీజన్‌లో సామాన్యుడిపై ఆర్థిక భారం తగ్గించేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా పౌరసరఫరాల శాఖ ద్వారా సబ్సిడీ సరకులు అందించనుంది. రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీ ధరలకే



తిరుపతిలో డిక్సన్ టెక్నాలజీస్‌కు భూ కేటాయింపు

-మొదటిపేజీ తరువాయి

అనుమతులు మంజూరు చేసింది. రూ.570.20 కోట్ల పెట్టుబడితో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా 2,565 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అదానీ క్లౌడ్ హబ్ ప్రాజెక్టు పురోగతిపై సమీక్ష నివేదికను కూడా పరిశీలించింది.

డిక్సన్ యూనిట్‌తో 2,300 మందికి ఉపాధి

తిరుపతి జిల్లాలోని నాయుడుపేటలో కార్బన్ కాస్మో సంస్థ ఏర్పాటు చేయనున్న పరిశ్రమకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.4,000.20 కోట్ల పెట్టుబడితో ఎల్ఎఫ్‌పీ ప్రీకర్సర్, క్యాథోడ్ మెటీరియల్స్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా 700 మందికి ఉపాధి లభించనుంది. తిరుపతిలో డిక్సన్ టెక్నాలజీస్ సంస్థ ఏర్పాటు చేయనున్న యూనిట్‌కూ అనుమతులు ఇచ్చింది. రూ.700 కోట్ల పెట్టుబడితో చేపట్టనున్న ఈ పరిశ్రమ ద్వారా 2,300 మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. భీమిలిలో అమానం సంస్థ ఏర్పాటు చేయనున్న గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఏఐ డేటా సెంటర్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 512 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు కోసం రూ.31,387 కోట్ల పెట్టుబడి పెట్టనున్నారు. దీనివల్ల 1,000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. భోగాపురంలో రిలయన్స్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు భూముల బదలాయింపు ప్రతిపాదనకూ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రావలి స్పిన్నర్స్ పరిశ్రమ విస్తరణకు కూడా అనుమతులు మంజూరు చేసింది. రూ.236.92 కోట్ల పెట్టుబడితో చేపట్టనున్న విస్తరణ ద్వారా 1,569 మందికి ఉపాధి లభించనుంది.

వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి

ఆథీ గ్రీన్ ఎనర్జీ, న్యూల్యాండ్ ల్యాబ్స్ సంస్థలకు ప్రోత్సాహకాలు మంజూరు చేసే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. విజయవాడలో 15 మెగావాట్ల సామర్థ్యంతో వ్యర్థాల నుంచి విద్యుత్ తయారు చేసే ప్లాంటు ఏర్పాటుకు అనుమతించింది. ఈ ప్లాంటులో రోజుకు 1,023 టన్నుల చెత్తను ప్రాసెస్ చేయనున్నారు. ఇందుకోసం జెన్‌కోకు చెందిన 5.50 ఎకరాల భూమిని విజయవాడ నగరపాలక సంస్థకు ఉచితంగా బదలాయించనున్నారు.



పోలీసు శాఖలో ప్రత్యేక విభాగం

మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక ట్రాఫిక్ నిర్వహణ, రహదారి భద్రతా విభాగాన్ని ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. డీజీపీ పరిధిలో పనిచేసే ఈ విభాగానికి ఐజీ స్థాయి అధికారి డైరెక్టర్‌గా వ్యవహరించనున్నారు.

టీటీడీలో కొత్త పోస్టులు

తిరుమల తిరుపతి దేవస్థానంలో రెండు కొత్త పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాన సన్నిధి యాదవ, అదనపు సన్నిధి యాదవ పోస్టులను మంజూరు చేసింది. దేవాదాయ శాఖ శిల్ప విభాగంలో చీఫ్ స్థపతి పోస్టు ఏర్పాటుకూ పచ్చజెండా ఊపింది.

అణు విద్యుత్ రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం

చిన్న మాడ్యులర్ రియాక్టర్ల సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అణు విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటులో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యానికి అనుమతించాలని కేబినెట్ నిర్ణయించింది. సెంబ్‌కార్ప్ సంస్థకు సంబంధించిన రూ.48.73 కోట్ల వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ప్రతిపాదనను షరతులతో క్రమబద్ధీకరించింది. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకూ అనుమతులు ఇచ్చింది. గ్రీన్‌కో సౌర విద్యుత్ ప్రాజెక్టు సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న 500 మెగావాట్ల నుంచి 1,500 మెగావాట్లకు పెంచాలని నిర్ణయించింది.

ప్రచురణకు ముందు పరిశీలించాల్సిన అంశాలు:

డిక్సన్ టెక్నాలజీస్‌కు భూ కేటాయింపు జరిగిందా, లేక యూనిట్ ఏర్పాటుకు మాత్రమే అనుమతి ఇచ్చారా అన్నది అధికారిక కేబినెట్ ప్రకటనతో నిర్ధారించాలి. అమానం, కార్బన్ కాస్మో, ఈ-ప్యాక్ సంస్థల పేర్లు, పెట్టుబడుల మొత్తాలు, ఉద్యోగాల సంఖ్యను అధికారిక పత్రాలతో సరిచూడాలి. టీటీడీలో మంజూరైన రెండు పోస్టుల అధికారిక హోదాల పేర్లను నిర్ధారించాలి. అణు విద్యుత్ రంగంలో ప్రైవేటు భాగస్వామ్యంపై తీసుకున్న నిర్ణయం అమలు విధానాన్ని అధికారిక ప్రకటన ఆధారంగా స్పష్టం చేయాలి.

శనగన శ్రీనివాస్ గౌడ్ ను టీడీపీ నుంచి బహిష్కరించాలి

నందమూరు టిడిపి నేతల ఆగ్రహం
ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికలలో నందమూరు ఎంపీటీసీ (జనసేన) కూటమి అభ్యర్థిని గానుబోయిన లక్ష్మీ దుర్గ ఓటమికి టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ శనగన శ్రీనివాస్ గౌడ్ కారణం అని అతనిని వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలని నందమూరు టిడిపి నేతలు ముక్తకంఠంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నందమూరి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీటీసీ అభ్యర్థిని భర్త గానుబోయిన వెంకటేశ్వరరావు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సాదుల కాళీ కృష్ణ, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సాదుల శ్రీనివాసరావు, నందమూరు, మారంపల్లి, ఆరుళ్ల గ్రామాల టిడిపి యూనిట్ ఇంచార్జ్ శనగన రాంబాబు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు అరసాల సుబ్బారావు, నాయకులు దార్లంక రాము, అరసాల వరప్రసాద్, దూల వెంకట సూర్యనారాయణ, కొప్పిశెట్టి రామారావు, టిడిపి బూత్ ఇంచార్జ్ ఆరుగొల్లు బాలయ్య మాట్లాడుతూ నందమూరులో ఎంపీటీసీ అభ్యర్థిని ఓటమికి తెలుగుదేశం నాయకుడు శనగన శ్రీనివాస్ గౌడ్ కారణం అన్నారు. ఈ సెగ్మెంట్లో జనసేన పార్టీకి సీటు ఖరారు చేయడంతో గ్రామంలోని నాయకులంతా మాట్లాడుకుని జనసేన అభ్యర్థిని గెలిపించాలని ఒక నిర్ణయానికి వచ్చామని చెప్పారు. కానీ కూటమి పొత్తు ధర్మానికి విరుద్ధంగా గాజు గ్లాసు గుర్తు కు బదులు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం చేయడం కారణంగానే జనసేన అభ్యర్థి ఓటమిపాలయ్యారని వారంతా తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో టిడిపి ఇన్చార్జ్ వలవల బాబ్జి మారంపల్లి పర్యటనకు వచ్చినప్పుడు తమంత ఆయనకు పరిస్థితిని వివరించామని తనతో మాట్లాడతానని ఆయన చెప్పారని కానీ ఫలితం లేదని వాపోయారు. తరువాత టిడిపి మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్ ముందు ఈ విషయం చర్చించగా శ్రీనివాస్ గౌడ్ తాను పార్టీకి కట్టుబడి ఉన్నానని, పార్టీని దాటి వ్యతిరేకంగా పనిచేయని ఆయన ఎదుట చెప్పి, మరలా ఊర్లోకి వచ్చిన తర్వాత టిడిపి శ్రేణులతో, సామాన్య ప్రజలతో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పదేపదే ఆయన అభ్యర్థించడం వల్లనే ఆమె ఓటమి చెందారని అన్నారు. కూటమిలో ఉంటూ ఒత్తు ధర్మాన్ని తుంగలో తొక్కి కూటమి అభ్యర్థి ఓటమికి కారణమైన శ్రీనివాస్ గౌడ్ పై పార్టీ అధిష్టానం తగిన నిర్ణయం తీసుకొని అతనిపై వేటు వేసి, పార్టీ నుంచి బహిష్కరించాలని వారంతా మొత్తం కోరారు. అతను నేను అలా చేయలేదని అబద్ధపు మాటలు చెప్తున్నాడని, అతను వైసీపీకి మద్దతు ఇచ్చాడో లేదో తెలియాలంటే గ్రామంలో అధిష్టానం సర్వే చేయించాలని, అతని కాల్ రికార్డింగ్స్, కాల్ డేటా తీస్తే విషయాలన్నీ బయటకు వస్తాయని వారు అన్నారు.



అతనే గనుక వైసీపీకి మద్దతు తెలుపకపోతే 36 ఓట్లు తేడాతో ఓడిపోయిన కూటమి అభ్యర్థిని 200కు పైచిలుకు ఓట్లతో గెలిచే వారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడిగా ఉంటూ కూటమి ధర్మానికి వెన్నుపోటు పొడిచిన శనగన శ్రీనివాస్ గౌడ్ ను టిడిపి ఇన్చార్జి వలవల బాబ్జి పార్టీ నుంచి బహిష్కరించాలని వారంతా డిమాండ్ చేశారు.కూలి పని చేసుకునే వ్యక్తిని రంగంలోకి దింపామని, కానీ సనగన శ్రీనివాస్ గౌడ్ చేసిన తీరుకు ఓటమి చెందిన వారు పరిస్థితి ఏమవుతుందని వారంతా తమను నిలదీస్తున్నారని నాయకులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆరుగొల్లు అర్జున్, ఆరుగొల్లు శ్రీను, ఖండవల్లి రమణ, రెడ్డి నాగరాజు, మార్లపూడి శ్రీను, మెరిపే వెంకటరత్నం, చిన్నం శ్రీను, చిన్నం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పోషణతో ఆరోగ్యం- విద్యతో అభివృద్ధి

పోషణ్ భీ- పఢాయీ భీ. కార్యక్రమం ప్రారంభించిన జి మాడుగుల మండల సిడిపిఓ బాలచంద్రామణి దేవి.

జి. మాడుగుల(మీ వార్త ప్రతినిధి) అల్లూరి సీతారామరాజు జిల్లా జీ మాడుగుల మండల కేంద్రంలో, పోషణతో ఆరోగ్యం-విద్యతో అభివృద్ధే. ధ్యేయంగా. చిన్నారుల సమగ్ర అభివృద్ధి, పౌష్టికాహారం, నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న "పోషణ్ భీ- పఢాయీ భీ" కార్యక్రమాన్ని జి. మాడుగుల మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని . చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బాలచంద్రామణి దేవి పేర్కొన్నారు..
ఈ కార్యక్రమం ద్వారా 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు ఆటపాటలు, పాటలు, కథలు, చిత్రలేఖనం, అక్షరాలు, సంఖ్యల గుర్తింపు వంటి వివిధ బోధనా కార్యక్రమాల ద్వారా పాఠశాల పూర్వ విద్యను అందించడం. అలాగే చిన్నారుల వయస్సుకు తగిన పౌష్టికాహారం అందించడం, క్రమం తప్పకుండా బరువు, ఎత్తు కొలవడం, ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం.
అంగన్‌వాడీ కార్యకర్తలు చిన్నారులకు ఆహారంతో పాటు విద్య కూడా సమానంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటరన్నారు. తల్లిదండ్రులకు కూడా పిల్లల మానసిక, శారీరక అభివృద్ధిలో తొలి ఐదు సంవత్సరాల ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించడం జరుగుతుందని. ప్రతి అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు ఆనందదాయకమైన అభ్యాస కేంద్రంగా ఉండాలని, ఆటల ద్వారా నేర్చుకునే విధానాన్ని ప్రోత్సహించాలని, ప్రతి చిన్నారికి నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య మరియు పౌష్టికాహారం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని "పోషణతో ఆరోగ్యం -- విద్యతో అభివృద్ధి" అనే లక్ష్యంతో జి. మాడుగుల మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ







కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు..

శనగన శ్రీనివాస్ గౌడ్ ను టీడీపీ నుంచి బహిష్కరించాలి



నందమూరు టిడిపి నేతల ఆగ్రహం
ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికలలో నందమూరు ఎంపీటీసీ (జనసేన) కూటమి అభ్యర్థిని గానుబోయిన లక్ష్మీ దుర్గ ఓటమికి టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ శనగన శ్రీనివాస్ గౌడ్ కారణం అని అతనిని వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలని నందమూరు టిడిపి నేతలు ముక్తకంఠంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నందమూరి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీటీసీ అభ్యర్థిని భర్త గానుబోయిన వెంకటేశ్వరరావు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సాదుల కాళీ కృష్ణ, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సాదుల శ్రీనివాసరావు, నందమూరు, మారంపల్లి, ఆరుళ్ల గ్రామాల టిడిపి యూనిట్ ఇంచార్జ్ శనగన రాంబాబు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు అరసాల సుబ్బారావు, నాయకులు దార్లంక రాము, అరసాల వరప్రసాద్, దూల వెంకట సూర్యనారాయణ, కొప్పిశెట్టి రామారావు, టిడిపి బూత్ ఇంచార్జ్ ఆరుగొల్లు బాలయ్య మాట్లాడుతూ నందమూరులో ఎంపీటీసీ అభ్యర్థిని ఓటమికి తెలుగుదేశం నాయకుడు శనగన శ్రీనివాస్ గౌడ్ కారణం అన్నారు. ఈ సెగ్మెంట్లో జనసేన పార్టీకి సీటు ఖరారు చేయడంతో గ్రామంలోని నాయకులంతా మాట్లాడుకుని జనసేన అభ్యర్థిని గెలిపించాలని ఒక నిర్ణయానికి వచ్చామని చెప్పారు. కానీ కూటమి పొత్తు ధర్మానికి విరుద్ధంగా గాజు గ్లాసు గుర్తు కు బదులు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం చేయడం కారణంగానే జనసేన అభ్యర్థి ఓటమిపాలయ్యారని వారంతా తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో టిడిపి ఇన్చార్జ్ వలవల బాబ్జి మారంపల్లి పర్యటనకు వచ్చినప్పుడు తమంత ఆయనకు పరిస్థితిని వివరించామని తనతో మాట్లాడతానని ఆయన చెప్పారని కానీ ఫలితం లేదని వాపోయారు. తరువాత టిడిపి మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్ ముందు ఈ విషయం చర్చించగా శ్రీనివాస్ గౌడ్ తాను పార్టీకి కట్టుబడి ఉన్నానని, పార్టీని దాటి వ్యతిరేకంగా పనిచేయని ఆయన ఎదుట చెప్పి, మరలా ఊర్లోకి వచ్చిన తర్వాత టిడిపి శ్రేణులతో, సామాన్య ప్రజలతో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పదేపదే ఆయన అభ్యర్థించడం వల్లనే ఆమె ఓటమి చెందారని అన్నారు. కూటమిలో ఉంటూ ఒత్తు ధర్మాన్ని తుంగలో తొక్కి కూటమి అభ్యర్థి ఓటమికి కారణమైన శ్రీనివాస్ గౌడ్ పై పార్టీ అధిష్టానం తగిన నిర్ణయం తీసుకొని అతనిపై వేటు వేసి, పార్టీ నుంచి బహిష్కరించాలని వారంతా మొత్తం కోరారు. అతను నేను అలా చేయలేదని అబద్ధపు మాటలు చెప్తున్నాడని, అతను వైసీపీకి మద్దతు ఇచ్చాడో లేదో తెలియాలంటే గ్రామంలో అధిష్టానం సర్వే చేయించాలని, అతని కాల్ రికార్డింగ్స్, కాల్ డేటా తీస్తే విషయాలన్నీ బయటకు వస్తాయని వారు అన్నారు. అతనే గనుక వైసీపీకి మద్దతు తెలుపకపోతే 36 ఓట్లు తేడాతో ఓడిపోయిన కూటమి అభ్యర్థిని 200కు పైచిలుకు ఓట్లతో గెలిచే వారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడిగా ఉంటూ కూటమి ధర్మానికి వెన్నుపోటు పొడిచిన శనగన శ్రీనివాస్ గౌడ్ ను టిడిపి ఇన్చార్జి వలవల బాబ్జి పార్టీ నుంచి బహిష్కరించాలని వారంతా డిమాండ్ చేశారు.కూలి పని చేసుకునే వ్యక్తిని రంగంలోకి దింపామని, కానీ సనగన శ్రీనివాస్ గౌడ్ చేసిన తీరుకు ఓటమి చెందిన వారు పరిస్థితి ఏమవుతుందని వారంతా తమను నిలదీస్తున్నారని నాయకులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆరుగొల్లు అర్జున్, ఆరుగొల్లు శ్రీను, ఖండవల్లి రమణ, రెడ్డి నాగరాజు, మార్లపూడి శ్రీను, మెరిపే వెంకటరత్నం, చిన్నం శ్రీను, చిన్నం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం మేయర్ అబ్దుల్ అబీదా, హసీం బేగ్ ను

శుభాకాంక్షలు తెలిపిన గోపు సత్యనారాయణ





మచిలీపట్నం నవంబర్ 10(మీ వార్త ప్రతినిధి) మచిలీపట్నం నగర మేయర్ అబ్దుల్ అబీదా గారిని, హసీం బేగ్ గారిని తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ గారు మాట్లాడుతూ, మచిలీపట్నం నగర అభివృద్ధి, ప్రజా సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ప్రజాప్రతినిధులుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. నూతన బాధ్యతల్లో వారు విజయవంతంగా ముందుకు సాగాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీమ్, జిల్లా కార్యదర్శి వసంత కుమారి, జిల్లా ఐటీడీపీ ఉపాధ్యక్షుడు రియాజ్ మొహమ్మద్, క్లస్టర్ ఇన్‌చార్జ్ తలారి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినం





జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి) విధి నిర్వహణలో అటవీ సంరక్షణ కొరకు ప్రాణాలు అర్పించిన అటవీ శాఖ అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీమతి కే. దేవి రాజేశ్వరి. ప్రతి సంవత్సరం నవంబర్ 10 వ తేదీన దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకునే రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని. మండల కేంద్రంలో గల జిమాడుగుల అటవీ శాఖ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కే. దేవిరాజేశ్వరి మరియు సిబ్బంది విధి నిర్వహణలో అటవీ, అభివృద్ధి, సంరక్షనే ధ్యేయంగా పాటుపడి ,విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ శాఖ అధికారులు సిబ్బంది, తమ ప్రాణాలు కోల్పోయారని. తెలిపారు.అటవీ సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత గా తీసుకోవాలని సూచించారు. అడవులు పెంచడం ద్వారా వాతావరణం కలుషితం కాకుండా ఉంటుందని స్థానికులకు ఉపాధి మెరుగుపడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం అమరవీరులకు నివాళులు అర్పిస్తూ, ప్రతి సంవత్సరం నవంబర్ 10వ తేదీన జరుపుకునే రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ వివి. నాయుడు, కే .విజయనిర్మల, ఎఫ్ బి ఓ కే. సంధ్యారాణి, జె. మాధవి, కే .సత్తిబాబు బాలన్న. ప్లాంటేషన్ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు..

అండర్-17 వాలీబాల్ బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన సీహెచ్. శ్రీవిద్య



పెంటపాడు నవంబర్ 10 (మీ వార్త ప్రతినిధి) అండర్-17 వాలీబాల్ బాలికల పశ్చిమ గోదావరి జిల్లా సెలక్షన్స్ నారాయణపురంలోని సమత స్పోర్ట్స్ అకాడమీలో మంగళవారం జరిగాయి. ఈ పోటీలలో పెంటపాడు మండలం ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సీహెచ్. శ్రీవిద్య (10ఏ) ఉత్తమ ప్రతిభ కనబరచి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో నవంబర్ 13న కోనసీమ జిల్లాలో జరగబోయే టోర్నమెంట్‌కు పశ్చిమగోదావరి జిల్లా తరపున ఆడటానికి ఎంపికైంది. శ్రీవిద్యకు పాఠశాల తరపున ప్రతిరోజూ వాలీబాల్‌లో ప్రత్యేక కోచింగ్ ఇచ్చి, సెలక్షన్స్‌కు తీసుకుని వెళ్ళి జిల్లా తరపున ఆడేందుకు కృషిచేసిన నల్లి పోసియ్య (బయాలజీ ఉపాధ్యాయుడు) ను ఎంఈఓ లు ఎం శ్రీనివాస్, టీవీ రామకృష్ణ వార్త, పాఠశాల హెచ్ఎం దాట్ల పద్మజ, ఎస్ఎంసి చైర్మన్ సురగాల రాంబాబు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

గల్ఫ్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశ చూపి లక్షలు దోచుకున్న కాపు సునీల్ చౌదరి, జల్లా మౌనిక

బాపట్ల కు చెందిన కాపు "సునీల్ చౌదరి" వీసా లేదు చెక్ బౌన్స్ కేసులు ఉన్నాయి,

ఏలూరుకు చెందిన జల్లా "మౌనిక" ఎకౌంట్ సీజ్ చేసుకుంది ఐడి కార్డ్ ఏమీ లేవు "పతకా"లేకుండా దుబాయ్ లో ఉంటున్నారు. వీరిద్దరిపై చెక్ బౌన్స్ కేసులు కూడా ఉన్నాయి

ఫేక్ వీసాలు పంపించి లక్షల రూపాయల దోచుకున్న కాపు సునీల్ చౌదరి,

లబోదిబో మంటున్న బాధితులు

మొగల్తూరు ఏలూరు నవంబర్ 10మీ వార్త జిల్లా ప్రతినిధి. వివరాలకు వెళితే నిరుద్యోగులను టార్గెట్ చేసి గల్ఫ్ కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని, ఫేక్ డాక్యుమెంట్లు ఫేక్ వీలు ఇచ్చి మా కంపెనీలో షేర్ ఇస్తామని రకరకాలుగా ఆశ చూపి అబద్ధాలు చెప్పి నమ్మించి గతంలో రాజేష్ అనే వ్యక్తి దుబాయిలో పనిచేశాడు రాజేష్ ని సునీల్ చౌదరి పరిచయం చేసుకుని నీవు ఇండియాలో ఉన్నావు కదా సబ్ ఏజెంట్ గా ఉండు నీకు నా కంపెనీలో షేర్ ఇస్తాను అని అతని ద్వారా, రాజేష్ అనే వ్యక్తి దగ్గర కూడా 5,80000 ఫోన్ పే ద్వారా మూడు లక్షలు బై హ్యాండ్ క్యాష్ తీసుకున్నాడు, రాజేష్ నీ నమ్మించాడు, రాజేష్ అతని మాటలు నమ్మి తెలిసిన వాళ్ళ దగ్గర వాళ్ళని అందర్నీ గ్యాదర్ చేసి సునీల్ చౌదరికి డబ్బు పంపించాడు అమలాపురం లో ఒక అతని దగ్గర నాలుగు లక్షల 75000 ఫోన్పే ద్వారా వేయించుకున్నాడు, లీల అనే అమ్మాయి దగ్గర లక్ష రూపాయలు వేయించుకున్నాడు, వీజా తీయలేదు, ఒక్క మనిషిని కూడా పంపించలేదు. తర్వాత సామర్లకోట లేడీస్ దగ్గర పిట్ట బుజ్జమ్మ, అన్నపూర్ణ, రమణమ్మ అనే వాళ్లను 8 నెలల క్రితం దుబాయ్ తీసుకెళ్లి హౌస్ అరెస్ట్ చేసి, దుబాయ్ లో ఆఫీసులకు అమ్మేశాడు, వాళ్లు పెద్ద వయసు వాళ్ళు, వాళ్లకి నడవడానికి చేత కావడం లేదు, ఆఫీస్ వాళ్లు, వాళ్ళ పాస్పోర్ట్ వాళ్ళకి ఇవ్వకుండా ఆఫీస్ వాళ్ల దగ్గరే ఉంచుకొని, కాపు సునీల్ చౌదరి ఇంటికి పంపించారు. వాళ్లను చౌదరి, శని లంజలు అని బూతులు తిడుతూ, కొట్టి వారిని మానసికంగా శరీరకంగాను హింసించి హౌస్ అరెస్ట్ చేశాడు, ఏపీ ఎన్నార్టీ గ్రూపు ద్వారా మాట్లాడి వాళ్ళని ఇండియాకు రప్పించారు. ఈ ముగ్గురు బాధితులకు ఏజెంటు "లీల"ఏడుగురు బాధితులు ఓగిరి రమేష్, తేడ్డి సంపత్, గురజారపు సాయిరాం, తింటా పాలు విల్సన్, లమ్ బ మల్లిక్, రాజు, వీళ్లకుఏజెంట్ ఉయ్యూరు రాజేష్, "రాజేష్"అమలాపురం రాజేష్ గారు పాలకొల్లు రాజు, వీళ్ళ దగ్గర కూడా నాలుగు లక్షల అరవై వేలు వేయించుకున్నాడు కాపు "సునీల్ చౌదరి", మధ్యలో కుమారి గారు ఉండి చౌదరిని నమ్మి, మధ్యవర్తిగా వ్యవహరించారు. వాళ్లు డబ్బులు ఇచ్చేస్తానని చెప్పి వాళు ళ డబ్బులు వాళ్ళకి ఇవ్వమంటే నేను ఇవ్వను నీకు



చేతనైంది చేసుకో నన్ను ఎవరు ఏం పీకలేరు అని అంటున్న కాపు సునీల్ చౌదరి, ఇలా ఎంతో మంది బాధితులను మోసం చేసి దోచుకుంటున్న కాపు సునీల్ చౌదరి, యూట్యూబర్ ప్రసాద్ కూడా 4 లక్షలు మోసపోయాడు, ఎవరినైనా మాటల ద్వారా నమ్మించి మోసం చేసే కాపు సునీల్ చౌదరి, ఇండియాకి రప్పించి బాధితులకు న్యాయం జరిగే వరకూ నేను పోరాడుతాను అని పాస్టర్ రాజేష్ మీడియా సమావేశంలో చెప్పడం జరిగింది. ప్రభుత్వం వారు కూడా వీరిపై చర్యలు తీసుకుని సునీల్ చౌదరిని జల్ల మౌనికను ఇండియాకి రప్పించి తగు న్యాయం జరిగించాలని, నష్టపోయిన బాధితులు, వారి బంధువులు కోరుకుంటున్నారు.

ఎమ్ ఎస్ ఎఫ్ ను బలోపేతం చేయాలి

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జ్ ఎస్ వాసుదేవరావు మాదిగ

తాడేపల్లిగూడెం నవంబర్ 10 (మీ వార్త ప్రతినిధి) ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, మాదిరిగా (ఎమ్ ఎస్ ఎఫ్) మాదిగ విద్యార్థి విభాగం కూడా బలోపేతం చెందాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ భవనంలో ఎమ్మార్పీఎస్ తాడేపల్లిగూడెం ఇంచార్జ్ పాతకాకుల నాగరాజు ఆధ్వర్యంలో, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ రత్నరాజు అధ్యక్షతన మంగళవారం ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్ఎఫ్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఇన్చార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి జిల్లా ఇన్చార్జ్ గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీల మాదిరి మాదిగ విద్యార్థి విభాగంను కూడా మాదిగ విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే అలవర్చాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ పోరాటం స్ఫూర్తిని, ఎమ్మార్పీఎస్ లక్ష్యం, దాని ఆదర్శ మార్గాలను విద్యార్థులకు ప్రాథమిక, ఇంటర్,డిగ్రీ, పీజీ,యూనివర్సిటీ, ఇంజనీరింగ్ విభాగం, తదితర విద్యార్థులకు ఎమ్మార్పీఎస్ ప్రాముఖ్యతను తెలపాల్సిన



అవసరం ఎంతైనా ఉందని, వారి ద్వారా ఎం ఎస్ ఎఫ్ ను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల జరిగిన జడ్పిటిసి ఎన్నికలలో తాడేపల్లిగూడెం జడ్పిటిసి అభ్యర్థిగా గెలుపొందిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేకూరి కిరణ్ కుమార్ ను ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు ఘనంగా సత్కరించారు. జడ్పిటిసి కిరణ్ కుమార్ మాట్లాడుతూ 2006 నుంచి 2011 వరకు కడియం ద గ్రామ సర్పంచ్ గా కూడా ప్రజలకు సేవలు అందించానన్నారు. గతంలో ఎమ్మార్పీఎస్ తాడేపల్లిగూడెం మండలం అధ్యక్షుడిగా పని చేశానని ఆయన గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మండలంలో మంచి నాయకత్వం ఉందని, ఇటీవల కాలంలో ఎమ్మార్పీఎస్ ముసుగులో కొందరు చెడ్డ పేరు తీసుకొస్తున్నారని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అన్న మందకృష్ణ ఆశ సాధనకు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఎంఆర్పీఎస్ కు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి శ్రీనివాస్, లంకా రాజశేఖర్, గాలింకి ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు బొల్లిపో రత్నాజీ, వీరి కొండయ్య, అరుగొళ్ళు వెంకట్ (లైన్ మాన్) కండెల్లి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా కృష్ణా డీసీసీబీ రూ.1 కోటి విరాళం – మాజీ మంత్రివర్యులు కృష్ణా డీసీసీబీ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురాం



అమరావతి నవంబర్ 10(మీ వార్త ప్రతినిధి) అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన నెట్టెం శ్రీ రఘురాం, మంత్రి కొల్లు రవీంద్ర ఆప్కాబ్ చైర్మన్ గన్నీ వీరాంజనేయులు ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు అండగా నిలిచేందుకు కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (కృష్ణా డీసీసీబీ) తరఫున ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1 కోటి విరాళం అందించే కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్, మాజీ మంత్రివర్యులు నెట్టెం శ్రీ రఘురాం గారు పాల్గొన్నారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని రాష్ట్ర మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర తో కలిసి నెట్టెం శ్రీ రఘురాం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణా డీసీసీబీ కామన్ గుడ్ ఫండ్ నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1,00,00,000 (ఒక కోటి రూపాయలు) విరాళంగా అందిస్తున్నట్లు వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా నెట్టెం శ్రీ రఘురాం గారు మాట్లాడుతూ, రైతు సంక్షేమమే కృష్ణా డీసీసీబీ ప్రధాన ధ్యేయమని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు అండగా నిలవడం సహకార బ్యాంకింగ్ వ్యవస్థ సామాజిక బాధ్యత అని తెలిపారు. "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. రైతు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వంతో పాటు సహకార రంగం కూడా బాధ్యతగా ముందుకు రావాలి. రైతుకు ఆర్థిక భరోసా కల్పించడం, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం మా ప్రథమ ప్రాధాన్యత. రైతుల సంక్షేమం కోసం కృష్ణా డీసీసీబీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని నెట్టెం శ్రీ రఘురాం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కృష్ణా డీసీసీబీ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురాం ని, బ్యాంకు ఉన్నతాధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు, ఆదరణ పొందుతూ సహకార బ్యాంకింగ్ రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న కృష్ణా డీసీసీబీ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తూ, అభివృద్ధిలో నూతన ప్రమాణాలు సృష్టించి, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

ఎంపిటిసి కే శుభాకాంక్షలు తెలిపిన కో.ఆర్డినేటర్



అమలాపురం, మీ వార్త ప్రతినిధి నవంబర్,10
ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో అయినవిల్లి మండలం నేదునూరు గ్రామంలో వైఎస్సార్సీపీ తరుపున ఎంపీటీసీ 2 అభ్యర్థి గా పోటీ చేసి 700 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించిన శ్రీమతి బూసి విజయనిర్మల,చంద్రశేఖర్ ను పీ.గన్నవరం నియోజకవర్గం కో.ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు వారి స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాల, పూలదండలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎంపిటిసి 1 లో వైఎస్సార్సీపీ అభ్యర్థి గా పోటీ చేసి ఓటమి పాలైన శ్రీమతి సకిలే భాగ్యలక్ష్మి,రవి కుమార్ లను కూడా కలిసి ఓటమి అనేది ఎప్పుడూ శాశ్వతం కాదు అని అధైర్యపడొద్దు పార్టీ మీకు అన్ని విషయాల్లో కూడా అండగా ఉంటుంది అని చెప్పి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెలలో జరగబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఇలానే కష్టపడి మన పార్టీ తరుపు అభ్యర్థిని అఖండ మెజారిటీ తో గెలిపించలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉపాధ్యక్షుడు కుడిపూడి విద్యాసాగర్, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మంద దుర్గారావు,అయినవిల్లి మండల పార్టీ అధ్యక్షుడు మేడిశెట్టి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లు కామన కృష్ణమూర్తి, గుమ్మడి ప్రసాద్, చిలువూరి సాయిరాజు,అబ్బాయిరాజు, జంగా ఏడుకొండలు, గ్రామశాఖ అధ్యక్షుడు బొంత సత్యనారాయణ, పులిదిండి ప్రభాకర్,తిప్పా చైతన్య కుమార్, పెనుమాల వెంకటరమణ, గుత్తుల శ్రీను,బండి శ్రీరాములు,గిడ్డ వీరబాబు మరియు తదితరులు పాల్గొన్నారు..

ముంపుకు గురైన వరి చేలను పరిశీలించిన కమిషనరేట్ జాయింట్ డైరెక్టర్ విజయభారతి



తాడేపల్లిగూడెం నవంబర్ 10 (మీ వార్త ప్రతినిధి) పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలంలోని ఆరుగొలను, నవాబుపాలెం, నందమూరు తదితర గ్రామాలలో వరద ముంపుకు గురై నీట మునిగి పాడైపోయిన వరి చేలను గుంటూరు కమిషనర్ కార్యాలయం జాయింట్ డైరెక్టర్ విజయభారతి, వ్యవసాయ పరిశోధన కేంద్రం మార్టేరు శాస్త్రవేత్తలు గిరిజరాణి, మల్లికార్జున రావు మంగళవారం తాడేపల్లిగూడెం వ్యవసాయ సహాయ సంచాలకులు వి నారాయణరావు తో కలిసి పర్యటించి తడిచిన పంటను పరిశీలించారు. కమిషనరేట్ జెడి విజయభారతి మాట్లాడుతూ వరుస తుఫానులతో పంటలు దెబ్బతిన్నాయని, దాంతో రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. తొలుత అర్నాబ్ తుఫాన్ తో పంటలు నేలకొరిగాయని, తరువాత వచ్చిన మురస తుఫాన్ పంటలను పూర్తిగా జలమయం అయ్యింది. ఎర్ర కాలువ పొంగి వరద ముంచేత్తడంతో, పంటలన్నీ నీటిలో మునిగి కుళ్ళిపోయాయని అపార నష్టం జరిగిందని ఆమె అన్నారు. సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించే రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆమె చెప్పారు. తమ పర్యటనలో భాగంగా పంట దిగుబడిని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏ డి ఏ, మండల వ్యవసాయ అధికారి వి నారాయణ రావు, గ్రామ వ్యవసాయ సిబ్బంది ఏ అనూష, పవన్, కుమార్, సుస్మిత, రమేష్, ధర్మరాజు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవ వేడుకలు



చింతలపూడి: నవంబర్ 10 (మీ వార్త ప్రతినిధి): ఏలూరు జిల్లా చింతలపూడిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నవంబర్ 10న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ వారు ఏర్పాటు చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్.జె.కె నరేంద్ర కుమార్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆధునిక వ్యాపార రంగంలో అకౌంటింగ్ ప్రాధాన్యత ఎంతో కీలకమని, ప్రతి సంస్థ ఆర్థిక కార్యకలాపాల నిర్వహణలో అకౌంటింగ్ ప్రధాన పాత్ర పోషిస్తుందని వివరించారు. అనంతరం పి. రాజాబాబు అకౌంటింగ్ దినోత్సవం ప్రాముఖ్యత, విద్యార్థులకు అకౌంటింగ్ పరిజ్ఞానం అవసరం గురించి ప్రసంగించారు.
అధ్యాపకులు టి గోపయ్య, పి అచ్చిబాబు, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థులకు అకౌంటింగ్ రంగం ప్రాముఖ్యత, దాని ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.

భీమేశ్వర ఆలయం వద్ద బిక్షాటన చేసే వ్యక్తులతో భక్తులకు ఇబ్బందులు





సామర్లకోట నవంబర్ 10 న్యూస్ (మీ వార్త ప్రతినిధి) పంచారామ క్షేత్రం సామర్లకోట శ్రీ చాళుక్య కుమార భీమేశ్వర స్వామి ఆలయం వద్ద బిక్షాటన చేస్తున్న వారితో భక్తులకు ఇబ్బందికరంగా మారుతోంది. స్వామివారి దర్శనానికి నిత్యం పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులు ఆలయ పరిసరాల్లో బిక్షాటన చేస్తున్న వారి కారణంగా అసౌకర్యానికి గురవుతున్నారని పలువురు వాపోతున్నారు. ఆలయ ప్రవేశ ద్వారాలు, పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తూ భక్తులను డబ్బులు అడగడం, కొందరు భక్తుల వెంటపడుతూఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలువినిపిస్తున్నాయి. ముఖ్యంగా కుటుంబ సమేతంగా వచ్చే భక్తులు, వృద్ధులు, మహిళలు అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన భీమేశ్వర ఆలయ పరిసరాల్లో ఇటువంటి పరిస్థితులు భక్తులకు ఇబ్బందికరంగా మారుతున్నాయని పలువురుఅభిప్రాయపడుతున్నారు. ఆలయ అధికారులు, పోలీసు శాఖ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.ం

ఈవీఎం గోదాము తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



మచిలీపట్నం: నవంబర్ 10(మీ వార్త ప్రతినిధి) కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గోదామును మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి తనిఖీ చేశారు.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవీఎంలు భద్రపరచిన గోదాము, వాటి సీళ్లు, సెక్యూరిటీ, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి రిజిస్టర్ లో సంతకం చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.కలెక్టర్ వెంట డిఆర్ఓ కే శ్రీధర్ రెడ్డి, ఈవీఎం నోడల్ అధికారి మార్కెటింగ్ ఎడి నిత్యానంద్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు.

కొనకళ్ల బ్రదర్స్ ను కలసిన గూడూరు మండల కూటమి నాయకులు



మచిలీపట్నం నవంబర్ 10(మీ వార్త ప్రతినిధి) ఆర్ టీ సి చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు మరియు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు ని ఈ రోజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మండల టీడీపీ అధ్యక్షులు గోపి నాగబాబు ప్రధాన కార్యదర్శి తోట వేణు నూతనంగా ఎన్నిక కాబడిన జడ్పీటీసీ సభ్యులు చోడగం శ్రీనివాసరావు ఎంపీపీ గా కూటమి బలపరచిన బొల్లా రాజేష్ మరియు నందం సాయి తేజ బొల్లా జగదీష్ బొల్లా ఫణి, నాయుడు కృపానంద్, పరిశే రాకేష్ దావు విఠల్ కూటమి సభ్యులు పాల్గొనడం జరిగింది.

రాష్ట్ర మంత్రులు వాసంశెట్టి సుభాష్, రాంప్రసాద్రెడ్డి కలిసిన టిడిపి నేతలు



ముమ్మిడివరం, నవంబర్ 10 (మీ వార్త ప్రతినిధి) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు గుత్తుల సాయి తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు తాడి నరసింహారావులు మంగళవారం సచివాలయం లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తో పాటు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి లను కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించడం పట్ల జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి ని మంత్రులు అభినందించారు.

అవంతి ఫ్యాక్టరీలో కార్మికులకు ఆరోగ్య పరీక్షలు.

ప్రత్తిపాడు నియోజకవర్గం.





ఏలేశ్వరం; నవంబర్ 10 (మీ వార్త ప్రతినిధి) మండలంలోని ఎర్రవరం గ్రామ పరిధిలో ఉన్న అవంతి సి ఫుడ్ ఫ్యాక్టరీ లో కార్మికులకు జే అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు బి జయరాం ఆధ్వర్యంలో వివిధ రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ సీనియర్ మేనేజర్ బి శంకర్,డిప్యూటీ మేనేజర్ ఆదివిష్ణు మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఇందులో భాగంగా కార్మికులకు వైద్య పరీక్షలతో పాటు మందులు అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో ఫ్యాక్టరీలో ప్రతి మంగళవారం కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యులు బి జయరాం మాట్లాడుతూ ఫ్యాక్టరీలో ఉన్న ప్రతి కార్మికులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఫ్యాక్టరీలో ఉన్న కార్మికుల అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పెద్దాపురం సబ్ యూనిట్ అధికారి ఎన్ వి సత్యనారాయణ మాట్లాడుతూ ఫ్యాక్టరీ పరిసరాల్లో నీటిని నిల్వలు లేకుండా చూసుకున్నట్లయితే కార్మికులకు ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎమ్ ఎల్ హెచ్ పిలు జి విజయశ్రీ, కే రజిని, ఏఎన్ఎంలు బి లక్ష్మి, జి సూర్యకళ, హెల్త్ అసిస్టెంట్ డి రాజు, ఆశాలు టి రత్నవల్లి, కే అరుణ కుమారి, ఫ్యాక్టరీ సిబ్బంది, బిందు, ఫణీంద్ర, భవాని, ఎన్ రామలక్ష్మి, ఏ ఉష తదితరులు ఉన్నారు.

మూలాపేట మూలస్థానేశ్వర ఆలయంలో వైభవంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమం.





నెల్లూరు జిల్లా సిటీ అక్టోబర్ 10 (మీ వార్తా ప్రతినిధి) ఆకాశదీపం దీపం వెలిగించిన మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి.ఘనస్వాగతం పలికిన మేయర్ రూప్ కుమార్,ఈఓ శ్రీనివాసులు రెడ్డి,టీడీపీ నేతలు. పెద్దసంఖ్యలో తరలి వచ్చి భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించిన మహిళలు. దీప కాంతులతో ఉట్టిపడ్డ ఆధ్యాత్మిక శోభ శివనామ స్మరణలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం. భువనేశ్వరీ సమేత మూలస్థానేశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన రమాదేవి పరమ శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీక మాస ప్రారంభ పూజలు కనుల పండుగగా జరిగాయి. ఆకాశదీపం వెలిగించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించారు. మంజునాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నా. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో అభివృద్ధితో పాటు అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా ఆకాశదీపాన్ని మంత్రి సతీమణి రమాదేవి వెలిగించారు.భక్తి శ్రద్ధలతో కార్తీక మాసాన్ని జరుపుకుని ఆయురారోగ్యాలతో తులతూగాలని కోరుకొంటున్నాను. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గండవరం లక్ష్మి,అన్నంగి సమత,గుణుకుల విజయలక్ష్మి,కాపు భవన్ కమిటీ మెంబర్ సూరిశెట్టి గాయత్రి,మెంటా కళ్యాణి,ఆలయ పాలకమండలి చైర్మన్ పుట్టా అజయ్,పాలకమండలి సభ్యులు,ఏకేఎం సత్రం చైర్మన్ మహేష్ ,రామాలయం చైర్మన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో లయన్ పేరిచర్ల వీరభద్రరాజు పుట్టినరోజు వేడుకలు



తాడేపల్లిగూడెం నవంబర్ 10 (మీ వార్త ప్రతినిధి) తాడేపల్లిగూడెం భవిత దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో లయన్ పేరిచర్ల వీరభద్రరాజు పుట్టినరోజు వేడుకలు రీజియన్ చైర్‌పర్సన్ లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు సౌజన్యంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల పిల్లలకు విద్యా సామగ్రి, కుర్చీలు, స్నాక్స్, ఎనర్జీ డ్రింక్స్ అందజేశారు. తాడేపల్లిగూడెం డైమండ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు చెన్నారెడ్డి సతీష్ మాట్లాడుతూ... మా క్లబ్ సభ్యులందరూ పుట్టినరోజు వేడుకలను దివ్యాంగుల చిన్నారుల మధ్య నిర్వహించుకుని, వారిలో సంతోషాన్ని, తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని కల్పిస్తున్నారని, సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్.కె. బాల ఈశ్వరయ్య, ఎం. చంద్రకుమారి మాట్లాడుతూ... పేరిచర్ల ఫౌండేషన్ మరియు తాడేపల్లిగూడెం డైమండ్ లయన్స్ క్లబ్ సభ్యులు దివ్యాంగుల పిల్లలకు అవసరమైన విద్యా సామగ్రి అందజేస్తూ, అనేక సేవా కార్యక్రమాలు భవిత కేంద్రంలో నిర్వహించి పిల్లల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంపై 7 రోజులు ఉచిత శిక్షణ

షెడ్యూల్ విడుదల చేసిన ఉపకులపతి ధనుంజయరావు



తాడేపల్లిగూడెం నవంబర్ 10 (మీ వార్త ప్రతినిధి) తేనెటీగలు ఉద్యాన పంటలకు ఎంతో ముఖ్యం. నాణ్యమైన తేనె ఉత్పత్తితో రైతులకు అదనపు ఆదాయం వస్తుంది. మహిళా సంఘాలు తేనె ఆధారిత కుటీర పరిశ్రమలతో మంచి ఆదాయం పొందవచ్చని డా. వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కట్టుపల్లి ధనుంజయరావు తెలిపారు. వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా 7 రోజుల ఉచిత శిక్షణ షెడ్యూల్ విడుదల చేశారు.1వ బ్యాచ్ కి నవంబర్ 16 - 22 నుంచి, ప్రారంభం కాగా 2వ బ్యాచ్ డిసెంబర్ 14 - 20 వరకు, 3వ బ్యాచ్ ఫిబ్రవరి 01 - 13 2027 వరకు జరుగుతాయని ఉపకులపతి ప్రకటన ద్వారా తెలిపారు. ప్రతి బ్యాచ్‌లో 25 మందికి ఉచిత భోజనం, వసతితో శిక్షణ ఇస్తారు. ఉద్యాన రైతులకు ప్రాధాన్యత ఉంటుందని ఆయన చెప్పారు. ఎన్బిహెచ్ఎం, అటారి జోన్-10 సహకారంతో నిర్వహిస్తున్నారు. తేనెటీగల సంరక్షణ, పట్టు నిర్వహణ, తేనె, మైనం, పుప్పొడి సేకరణపై శిక్షణ ఇస్తారు. 24 రకాల పరికరాలు, పెట్టెలు రాయితీపై అందిస్తారు.
ఆసక్తి ఉన్నవారు ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, పాస్‌పోర్ట్ ఫోటోతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉపకులపతి ధనుంజయరావు తెలిపారు. సంప్రదించాల్సిన వారి ఫోన్ నెంబర్లు ఈ క్రింద తెలుపబడినవి.
డా. సి.హెచ్. కిరణ్ కుమార్, సీనియర్ శాస్త్రవేత్త ఉ హెడ్, కెవికె, వెంకట్రామన్నగూడెం - 7382633692
డా. కె. అర్చన, శాస్త్రవేత్త - 9502435151

పత్తిపాడు కనకదుర్గమ్మ ఆలయం వద్ద అఖండ అన్న సమారాధన





పెంటపాడు నవంబర్ 10 (మీ వార్త ప్రతినిధి) తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలో ని బైపాస్ రోడ్ వై జంక్షన్ లో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం వద్ద దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధనలో 5 వేల మందికి పైగా భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించినట్లు దేవస్థానం కార్యనిర్వాహక అధికారి జవ్వాది కృష్ణ తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ మజ్జి అప్పారావు మాట్లాడుతూ దసరా ఉత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయన్నారు. ఉత్సవాల ముగింపులో భాగంగా అఖండ అన్న సమారాధన నిర్వహించామని ప్రత్తిపాడు తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ప్రయాణికులు సైతం అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగిందన్నారు. జనసేన పార్టీ పెంటపాడు మండల ప్రధాన కార్యదర్శి చెరుకూరి జగత్ సోమశేఖర్ (పండు) మాట్లాడుతూ ఈ ప్రదేశంలో వెలసిన కనకదుర్గమ్మ తల్లి చల్లని దయతో ప్రత్తిపాడు గ్రామం సుభిక్షంతో విరాజిల్లుతుందన్నారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆలయ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన ఆదేశాలతో ఆలయ కమిటీ వారు అనునిత్యం ప్రజలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను కల్పిస్తున్నారని తెలిపారు. ప్రతివారం ఈ ఆలయంలో అన్న సమారాధన నిర్వహించబడుతుందని ఆయన అన్నారు.అమ్మవారి దర్శనంతో అంతా మంచే జరుగుతుందన్నారు. తల్లి కటాక్షంతో ఈ ఆలయం మీదుగా వెళ్లే ప్రయాణికులకు సైతం మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మట్టా రాంబాబు, పువ్వల సత్యనారాయణ, వీర్ల నాగేశ్వరరావు, పెనుమాక వెంకటరత్నం వివిధ గ్రామాల భక్తులు, ప్రయాణికులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదన్న స్వీకరించారు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం.

క్లస్టర్ ఇంచార్జ్ బొద్దిరెడ్డి గోపి ఆధ్వర్యంలో మీడియా సమావేశం.

ప్రత్తిపాడు నియోజకవర్గం.





ఏలేశ్వరం; నవంబర్ 10 (మీ వార్త ప్రతినిధి) పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోబొదిరెడ్డి గోపి మీడియాతో మాట్లాడుతూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఏలేశ్వరం మున్సిపాలిటీ ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగానే ఎన్నికలు జరిగాయి.కౌంటింగ్ హాల్లో ఏలేశ్వరం పట్టణ అధ్యక్షులు నారాయణ స్వామి మేము ఉన్నామని,ఎలాంటి తప్పుడు లేదా అవాంఛనీయ మార్గాలు లేకుండా ప్రజాస్వామ్య బద్ధంగానే ఎన్నికలు జరిగాయని బొదిరెడ్డి గోపి స్పష్టం చేశారు.ప్రజల దీవెనలతోనే తమ కౌన్సిలర్, చైర్మన్ అభ్యర్థులు గెలుపొందారని ఆయన తెలిపారు.ప్రమాణానికి సిద్ధం తమ గెలుపుపై ఎలాంటి అనుమానాలున్నా,తాము అధికార అక్రమాలకు పాల్పడలేదని నిరూపించడానికి నచ్చిన దేవుడి దగ్గర ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాము.మీరు సిద్ధమా అని సవాలు విసిరారు.మీడియా సమక్షంలో ప్రమాణం చేసేందుకు ప్రత్యర్థులకు నచ్చిన తేదీని, ఫిక్స్ చేయాలని సవాల్ విసిరారు.డీఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అంతా కౌంటింగ్ హాల్ చుట్టూ పహారా కాసిందే తప్ప,అనధికారికంగా ఎవరూ లోపలికి ప్రవేశించలేదని స్పష్టం చేశారు.

బిజినెస్

బిలియనీర్లకు భారీ ఊరట.. పన్ను వసూలు ప్లాన్‌కు బ్రేక్!



కోట్లాది రూపాయల సంపద ఉన్నవారికి అదనపు పన్ను వేయాలా? వద్దా? ఈ ప్రశ్నకు అమెరికాలోని కాలిఫోర్నియా ప్రజలు తమ ఓటుతో సమాధానమిచ్చారు. బిలియనీర్ల సంపదపై 5 శాతం పన్ను విధించాలన్న ప్రతిపాదనను తిరస్కరించారు. దీంతో అత్యంత ధనవంతులపై పన్ను వేసి ఆరోగ్య రంగానికి నిధులు సమకూర్చాలన్న ప్రయత్నానికి బ్రేక్ పడింది. కాలిఫోర్నియాలో మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్, కిమ్ కర్దాషియాన్, ఓప్రా విన్‌ఫ్రే వంటి సుమారు 200 మంది బిలియనీర్లు ఉన్నారు. వీరిలో 110 కోట్ల డాలర్లకు (సుమారు రూ.9 వేల కోట్లకు పైగా) మించి సంపద ఉన్నవారిపై ఈ పన్ను విధించాలని 'ప్రపోజిషన్ 40' పేరుతో ప్రతిపాదన తీసుకొచ్చారు. దాంతోపాటుగా వీరి మొత్తం ఆస్తులు, షేర్ల విలువపై ఒకేసారి 5 శాతం పన్ను వసూలు చేయాలనుకున్నారు. ఈ పన్నుతో సుమారు 10,000 కోట్ల డాలర్లు సమకూరుతాయని అంచనా వేశారు. అయితే, ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన పన్నులు, ఖర్చులకు సంబంధించిన కొత్త చట్టం కారణంగా కాలిఫోర్నియాలో ఆరోగ్య రంగానికి కేంద్ర నిధులు తగ్గనున్నాయి. ఈ లోటును పూడ్చడంతోపాటు వైద్య సేవలకు ఆ డబ్బును ఉపయోగించాలని ప్రతిపాదకులు భావించారు. కాని, ఈ ప్రతిపాదనకు డెమొక్రాట్లు, కార్మిక సంఘాల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. మరోవైపు, గూగుల్ సహ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్, కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్‌లు ఈ పన్నును వ్యతిరేకించారు. పన్ను విధిస్తే బిలియనీర్లు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతారని, దీంతో రాష్ట్రానికి వచ్చే ఆదాయపు పన్ను కూడా తగ్గుతుందని గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదనను అడ్డుకునేందుకు సెర్గీ బ్రిన్ ఏకంగా 10 కోట్ల డాలర్లకు పైగా ఖర్చు చేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఈ పన్నుకు మద్దతు ఇచ్చిన కార్మిక సంఘాల నాయకుడు డేవ్ రీగన్ మరోసారి ప్రయత్నిస్తామని ప్రకటించారు. 2028లో బిలియనీర్లపై పన్ను విధించే ప్రతిపాదనను మళ్లీ తీసుకొస్తామని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్న కాలిఫోర్నియాలో ధనవంతులు, పేదల మధ్య భారీ ఆర్థిక వ్యత్యాసం ఉంది. అయినప్పటికీ బిలియనీర్లపై అదనపు పన్ను విధించాలన్న ప్రతిపాదనకు ఓటర్లు మద్దతు ఇవ్వకపోవడమనేది చర్చనీయాంశంగా మారింది.

సీఈఓపై దర్యాప్తు ఎఫెక్ట్.. ఒక్కరోజులో ఎన్విడియా మార్కెట్ విలువ రూ.17 లక్షల కోట్లు ఆవిరి!



ప్రపంచంలోనే అత్యంత విలువైన టెక్ కంపెనీల్లో ఒకటైన ఎన్విడియాకు ఒక్కరోజులో భారీ నష్టం వాటిల్లింది. ఆ సంస్థ సీఈఓ జెన్సన్ హువాంగ్‌పై వచ్చిన వివాదాస్పద ఆరోపణలు, కంపెనీ బోర్డు ప్రారంభించిన అంతర్గత దర్యాప్తు ఇన్వెస్టర్లలో ఆందోళనకు కారణమయ్యాయి. దీంతో అమెరికా స్టాక్ మార్కెట్‌లో సోమవారం ఎన్విడియా షేర్లు 4.27 శాతం పడిపోయాయి. ఈ పతనంతో కంపెనీ మార్కెట్ విలువలో సుమారు 190 బిలియన్ డాలర్లు (రూ.17 లక్షల కోట్లకు పైగా) తగ్గిపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి ఒక్కో షేరు ధర 7.97 డాలర్లు తగ్గి 178.67 డాలర్ల వద్ద స్థిరపడింది.

ఒక్కరోజులో 190 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ తగ్గుదల

శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి ఎన్విడియా మార్కెట్ విలువ సుమారు 4.5 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. సోమవారం ట్రేడింగ్‌లో ఒక దశలో షేర్లు 7.5 శాతం వరకు పడిపోవడంతో కంపెనీ మార్కెట్ విలువ భారీగా తగ్గింది. రాయిటర్స్ నివేదిక ప్రకారం.. మార్కెట్ ముగిసే సమయానికి షేరు ధర 4.27 శాతం తగ్గి 178.67 డాలర్లకు చేరింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువలో సుమారు 190 బిలియన్ డాలర్లు ఆవిరయ్యాయి. భారత కరెన్సీలో ఈ మొత్తం రూ.17 లక్షల కోట్లకు పైమాటే.

ఫోర్బ్స్ కుబేరుల జాబితాలోనూ రెండు స్థానాలు పతనం

ఎన్విడియా షేర్ల పతనం జెన్సన్ హువాంగ్ వ్యక్తిగత సంపదపైనా ప్రభావం చూపింది. ఫోర్బ్స్ రియల్‌టైమ్ బిలియనీర్స్ జాబితా ప్రకారం.. నవంబర్ 9న ఆయన సంపద 6.8 బిలియన్ డాలర్లు తగ్గి 155.4 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ప్రపంచ కుబేరుల జాబితాలో ఎనిమిదో స్థానం నుంచి పదో స్థానానికి దిగజారారు. వారెన్ బఫెట్, లారీ ఎలిసన్ ఆయనను అధిగమించారు. హువాంగ్ సంపదలో ఎక్కువ భాగం ఎన్విడియాలో ఆయనకున్న 3.5 శాతానికి పైగా వాటా నుంచే వస్తోంది. అందుకే షేర్ల ధరలో మార్పులు ఆయన సంపదపై నేరుగా ప్రభావం చూపుతున్నాయి.

ఏఐ పెట్టుబడులపై సందేహాలూ కారణమేనా?

ఎన్విడియా షేర్లపై ఒత్తిడికి హువాంగ్ వ్యవహారంతో పాటు ఏఐ రంగంపై ఇన్వెస్టర్లలో పెరుగుతున్న ఆందోళనలు కూడా కారణమవుతున్నాయి. డేటా సెంటర్ల నిర్మాణం, విద్యుత్ వినియోగం, ఏఐ మౌలిక సదుపాయాలపై భారీగా పెట్టుబడులు పెట్టడం వల్ల ఆశించిన స్థాయిలో లాభాలు వస్తాయా? అనే సందేహాలు మార్కెట్‌లో ఉన్నాయి. మరోవైపు అమెరికా–చైనా మధ్య చిప్ ఎగుమతులపై ఆంక్షలు, నియంత్రణలు మరింత కఠినమయ్యే అవకాశం కూడా ఎన్విడియాకు సవాలుగా మారవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం కంపెనీకి సంబంధించిన దర్యాప్తు కొనసాగుతోంది. నవంబర్ 17న ఎన్విడియా త్రైమాసిక ఆర్థిక ఫలితాలు ప్రకటించనుంది. ఈ ఫలితాలతో పాటు దర్యాప్తులో వెలువడే అంశాలు కంపెనీ షేర్ల తదుపరి కదలికలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

వివాహేతర సంబంధం.. చైనా గూఢచర్యం ఆరోపణలు

చైనా గూఢచారిగా అనుమానిస్తున్న అలిస్ హువాంగ్‌తో తనకు వివాహేతర సంబంధం ఉందని ఎన్విడియా సీఈవో జెన్సెన్ హువాంగ్ అంగీకరించారు. అలిస్ జెన్సన్‌తో సన్నిహిత సంబంధం ఏర్పరచుకుని ఆ తర్వాత సున్నితమైన సమాచారాన్ని చైనాకు బదిలీ చేసినట్టు వార్తా కథనాలు చెప్తున్నాయి. ఈ వ్యవహారంపై హువాంగ్ తన ఉద్యోగులకు పంపిన సందేశంలో భార్య, పిల్లలను బాధపెట్టినందుకు విచారం వ్యక్తం చేసినట్లు సమాచారం. తాను చేసిన పనికి క్షమాపణలు చెబుతూ.. కంపెనీ దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని వెల్లడించినట్లు కథనాలు తెలిపాయి.

ఈ పరిణామాల నేపథ్యంలో ఎన్విడియా బోర్డు స్వతంత్ర డైరెక్టర్లు, బయటి న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ద్వారా దర్యాప్తు చేపట్టింది. అయితే జాతీయ భద్రతకు లేదా ఎన్విడియా రహస్య సమాచారానికి ముప్పు వాటిల్లిందని భావించడానికి ఎలాంటి కారణాలు లేవని బోర్డు స్పష్టం చేసింది. హువాంగ్ నాయకత్వంపై తమకు విశ్వాసం ఉందని పేర్కొంది. చైనా విదేశాంగ శాఖ సైతం గూఢచర్య ఆరోపణలను ఖండించింది.

ఇండియా వర్సెస్ న్యూజిలాండ్: ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయిన మూడో వన్డే

భారత్-న్యూజిలాండ్ మధ్య మూడో వన్డేకు వర్షం అంతరాయం కలిగించింది. హామిల్టన్‌లోని సెడ్డన్ పార్క్‌లో మంగళవారం జరగాల్సిన ఈ మ్యాచ్ ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. దీంతో ఐదు వన్డేల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యం కొనసాగుతోంది. ఉదయం నుంచి వర్షం కురుస్తుండడంతో టాస్ ఆలస్యమైంది. పలుసార్లు టాస్‌ను వాయిదా వేశారు. మధ్యలో కాసేపు వరుణుడు విరామం ఇవ్వడంతో టాస్ వరకు మార్గం సుగమమైంది. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. వరుసగా మూడోసారి టాస్ గెలిచిన గిల్.. గత రెండు మ్యాచ్‌ల్లో ఆడిన జట్టుతోనే బరిలోకి దిగాలని నిర్ణయించాడు. మ్యాచ్‌ను 40 ఓవర్లకు కుదించి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే మ్యాచ్ ప్రారంభానికి సిద్ధమవుతున్న



సమయంలో మళ్లీ వర్షం మొదలైంది. కాసేపటికే అది మరింత పెరగడంతో మైదానాన్ని తిరిగి కవర్లతో కప్పేశారు. ఆటగాళ్లు కూడా డ్రెస్సింగ్ రూములకు చేరుకున్నారు. న్యూజిలాండ్ కాలమానం ప్రకారం రాత్రి 7.50 గంటలకు 20 ఓవర్ల మ్యాచ్ నిర్వహించేందుకు తుది గడువు ఉంది. అప్పటికి ఇంకా 70 నిమిషాల సమయం ఉన్నప్పటికీ వర్షం తగ్గే సూచనలు కనిపించకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మూడో వన్డే రద్దుతో భారత్‌కు సిరీస్‌లో 2-0 ఆధిక్యం కొనసాగుతోంది. మిగిలిన రెండు మ్యాచ్‌ల కోసం ఇరు జట్లు టౌరంగాకు వెళ్లనున్నాయి. నాలుగో వన్డే నవంబర్ 13న బే ఓవల్‌లో, ఐదో వన్డే నవంబర్ 15న జరగనున్నాయి.

స్పోర్ట్స్

తండ్రిని తలపించే బ్యాటింగ్.. సెహ్వాగ్ తనయుడి 160 పరుగుల విధ్వంసం



భారత క్రికెట్‌లో మరో యువ సంచలనం వెలుగులోకి వచ్చాడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లను హడలెత్తించిన మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ వారసుడు ఆర్యవీర్ సెహ్వాగ్.. తండ్రి తరహాలోనే మైదానంలో దూకుడు చూపించాడు. అండర్-19 ఆసియా కప్ 2026లో భాగంగా మంగళవారం యూఏఈతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఆర్యవీర్ 160 పరుగులతో చెలరేగాడు. 168 బంతులు ఎదుర్కొని భారీ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ టోర్నీలో ఇప్పటివరకు ఒక ఇన్నింగ్స్‌లో నమోదైన అత్యధిక వ్యక్తిగత స్కోరు ఇదే. మ్యాచ్ ఆరంభంలో ఆర్యవీర్ ఆచితూచి ఆడాడు. తొలి పరుగులు చేసేందుకు 14 బంతులు తీసుకున్నాడు. క్రీజులో కుదురుకున్నాక మాత్రం ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కీలక మ్యాచ్‌లో అతడి శతకం భారత్‌ను పటిష్ఠ స్థితిలో నిలిపింది. చివరకు 168 బంతుల్లో 160 పరుగులు చేసి ఔటయ్యాడు. 153 పరుగుల వద్దే ఈ టోర్నీలో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును అధిగమించాడు. తండ్రి వీరేంద్ర సెహ్వాగ్ తొలి బంతి నుంచే బౌలర్లపై దాడి చేసేవాడు. అయితే ఆర్యవీర్ తన ఆటతీరులో తండ్రి దూకుడుతో పాటు విరాట్ కోహ్లీ నుంచి స్ఫూర్తి పొందుతున్నట్లు గతంలో వెల్లడించాడు. దూకుడుగా ఆడటమంటే తనకు ఇష్టమని, సెహ్వాగ్ శైలితో పాటు కోహ్లీ తరహాలోనూ క్రికెట్ ఆడాలనుకుంటున్నానని చెప్పాడు. ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం చెలాయించి భారత్‌కు విజయాలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నాడు. దాన్ని ఆచరణలో పెడుతున్నట్లు తాజా ఇన్నింగ్స్‌తో స్పష్టమవుతోంది.

ముంబై ఇండియన్స్‌కు అర్షదీప్ సింగ్.. ట్రేడ్ ఖరారు చేసిన తండ్రి!

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు అతిపెద్ద సంచలనం నమోదైంది. యువ పేస్ బౌలర్ అర్షదీప్ సింగ్ పంజాబ్ కింగ్స్‌ను వీడి ముంబై ఇండియన్స్ జట్టులోకి మారాడు. ఈ భారీ ట్రేడ్‌కు సంబంధించి పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలు ఇంకా అధికారిక ప్రకటన విడుదల చేయనప్పటికీ, ఈ విషయాన్ని అర్షదీప్ తండ్రి దర్శన్ సింగ్ స్వయంగా ధ్రువీకరించారు. ప్రస్తుతం న్యూజిలాండ్ పర్యటనలో తన కుమారుడితో పాటు ఉన్న ఆయన, ఈ ట్రేడ్‌కు సంబంధించిన అధికారిక సమాచారం తమకు అందిందని ఒక వీడియో ఇంటర్వ్యూలో వెల్లడించారు. దీంతో ఈ ట్రేడ్ దాదాపు ఖరారైనట్లేనని స్పష్టమైంది.

మాకు కూడా ఆశ్చర్యంగానే ఉంది: దర్శన్ సింగ్

ప్రముఖ క్రీడా జర్నలిస్ట్ విమల్ కుమార్‌తో న్యూజిలాండ్‌లో మాట్లాడిన దర్శన్ సింగ్, ఈ ట్రేడ్ గురించి తమకు ముందుగా ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. "ఈ ట్రేడ్ జరిగిందని మాకు కూడా ఆశ్చర్యంగానే తెలిసింది. దీని గురించి మాతో ముందస్తు చర్చలు ఏమీ జరపలేదు. ఇప్పుడు ట్రేడ్ అయినట్లు అధికారిక సమాచారం అందిందని అనుకుంటున్నాను" అని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ ఒప్పందంలో భాగంగా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పంజాబ్ కింగ్స్‌కు వెళ్తున్నాడా? లేదా? అనే విషయంపై ఆయన ఎలాంటి వ్యాఖ్య చేయలేదు.

పంజాబ్‌ను వీడటం భావోద్వేగంగా ఉంది

పంజాబ్ కింగ్స్‌తో అర్షదీప్‌కు ఉన్న అనుబంధాన్ని దర్శన్ సింగ్ గుర్తుచేసుకున్నారు. "ఒక వ్యక్తి ఎక్కడ పుట్టినా, ఆ ప్రదేశంతో జీవితాంతం ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంటుంది. అర్షదీప్‌కు పంజాబ్ కింగ్స్ అలాంటిదే. ఆ జట్టుతో అతనికి బలమైన బంధం ఉంది. అందుకే ఆ జట్టును వీడాల్సి రావడం కొంచెం భావోద్వేగంగా అనిపిస్తోంది" అని ఆయన అన్నారు. అయితే, ప్రతీ ఫ్రాంచైజీ తమ జట్టు సమతూకం కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని, వారు కూడా



అందుకు అనుగుణంగానే అర్షదీప్‌ను ట్రేడ్ చేసి ఉంటారని అభిప్రాయపడ్డారు.

ముంబై జట్టులోకి వెళ్లడం సంతోషమే

పంజాబ్‌ను వీడటం బాధగా ఉన్నప్పటికీ, ముంబై ఇండియన్స్ జట్టులోకి వెళ్లడంపై దర్శన్ సింగ్ సంతోషం వ్యక్తం చేశారు. "ముంబై ఇండియన్స్‌లో చేరడం మాకు చాలా ఆనందంగా ఉంది. అక్కడ అతని పాత కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ వంటి పాత సహచరులు ఉన్నారు. కాబట్టి మేం సంతోషంగా ఉన్నాం" అని వివరించారు. ఐపీఎల్ 2027లో బుమ్రా, అర్షదీప్ కలిసి బౌలింగ్ చేయడాన్ని చూడటానికి తాను కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. "ఇక ముంబై బౌలింగ్ అటాక్ అద్భుతంగా ఉంటుంది. ఏ స్కోరునైనా వారు అడ్డుకోగలరు. ప్రత్యర్థి జట్లను 200 పరుగుల లోపే కట్టడి చేస్తారని అభిమానులు అంటున్నారు. ఇది గొప్ప భాగస్వామ్యం అవుతుంది" అని ఆయన అన్నారు. అయితే, ఐపీఎల్‌లో పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలంగా (ఫ్లాట్‌గా) ఉంటాయని, అక్కడ ఏమైనా జరగొచ్చని వాస్తవిక దృక్పథంతో వ్యాఖ్యానించారు. ఈ ట్రేడ్ జీతం, ఇతర వివరాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది.



‘ఇట్లు అర్జున’ ఈవెంట్‌లో రామ్ చరణ్ టంగ్ స్లిప్.. ‘కాకా’ మూవీపై బిగ్ అప్‌డేట్!

మహేష్ రెడ్డి తనయుడు అనీష్ హీరోగా టాలీవుడ్‌కు పరిచయం అవుతున్న చిత్రం ‘ఇట్లు అర్జున’. మహేష్ ఉప్పల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు వెంకీ కుడుముల నిర్మాతగా వ్యవహరిస్తుండగా.. కింగ్ నాగార్జున సమర్పిస్తున్నారు. అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం జోరుగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల హైదరాబాద్‌లో గ్రాండ్‌గా మ్యూజికల్ కాన్సర్ట్ నిర్వహించారు. ఈ వేడుకకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఈ కార్యక్రమంలో చరణ్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ‘ఇట్లు అర్జున’ సినిమాలో హీరో అనీష్ మూగవాడి పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని ప్రస్తావించిన రామ్ చరణ్.. తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకంగా నిలిచిన ‘రంగస్థలం’ సినిమాను గుర్తుచేసుకున్నారు. “రంగస్థలం సినిమాలో నేను చేసిన మూగవాడి పాత్ర కంటే.. ఈ సినిమాలో అనీష్ చేస్తున్న మూగవాడి క్యారెక్టర్ ఇంకా పెద్ద హిట్ అవ్వాలి” అంటూ మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అయితే ఇక్కడే చరణ్ నోటి నుంచి చిన్న పొరపాటు దొర్లింది. ‘రంగస్థలం’ సినిమాలో ఆయన పోషించిన చిట్టిబాబు పాత్రకు వినికిడి లోపం ఉంటుంది. అంటే ఆ పాత్ర చెవిటిది కానీ మూగది కాదు. అయితే ప్రసంగం మధ్యలో ఫ్లోలో చరణ్ మూగవాడి పాత్ర అంటూ పేర్కొనడంతో అభిమానులు ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. సరదాగా మీమ్స్ కూడా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ అనస్వర రాజన్ గురించి కూడా రామ్ చరణ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఆమె నటన అద్భుతంగా ఉందని ప్రశంసించారు. భవిష్యత్తులో టాలీవుడ్‌లో ఆమె మంచి స్థాయికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ‘ఇట్లు అర్జున’ సినిమాలో అనీష్, అనస్వర రాజన్ మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని, ఇద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చరణ్ అభిప్రాయపడ్డారు.అనస్వర రాజన్ ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా ‘కాకా’లోనూ నటిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రస్తావించిన రామ్ చరణ్.. తన తండ్రి చిరంజీవిని గుర్తుచేసుకుంటూ సరదాగా వ్యాఖ్యానించారు. “అనస్వర మా నాన్నగారి ‘కాకా’ సినిమాలో కూడా అద్భుతమైన పాత్ర చేస్తోంది. అయితే మా నాన్నగారిలాగా ‘చిరు లీక్స్’ పేరుతో నేను ఆమె క్యారెక్టర్ ఏంటనేది ఇప్పుడే లీక్ చేయను” అంటూ నవ్వులు పూయించారు. ఇక ‘కాకా’ సినిమా విజయంపై రామ్ చరణ్ తన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. “ఈ సంక్రాంతికి ‘కాకా’ సినిమాతో మేం పక్కాగా బ్లాక్‌బస్టర్ కొడుతున్నాం” అంటూ ఎంతో కాన్ఫిడెంట్‌గా చెప్పారు. దీంతో అక్కడున్న మెగా అభిమానులు కేరింతలు, అరుపులతో సందడి చేశారు.

వరుస సినిమాలతో విజయ్ సేతుపతి బాక్సాఫీస్ దండయాత్ర.. రెండు నెలల్లో రెండు చిత్రాలు..!



‘బత్తా’ సినిమా విజయంతో మంచి జోష్‌లో ఉన్న కోలీవుడ్ స్టార్ హీరో, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఇప్పుడు వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇకపై బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో థియేటర్లలో సందడి చేయబోతున్నారు. ఇప్పటికే ఆయన నటిస్తున్న పలు క్రేజీ ప్రాజెక్టులు విడుదలకు సిద్ధమవుతుండగా, మరికొన్ని చిత్రాలు నిర్మాణ దశలో ఉన్నాయి. ముఖ్యంగా రాబోయే కొన్ని నెలల్లో విజయ్ సేతుపతి సినిమాలు వరుసగా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరుగుతోంది. విజయ్ సేతుపతి నటించిన క్రైమ్ థ్రిల్లర్ ‘ట్రైన్’ ముందుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రముఖ దర్శకుడు మిస్కిన్ తెరకెక్కించిన ఈ చిత్రంపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను గ్రాండ్‌గా విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. మిస్కిన్ తనదైన ప్రత్యేకమైన మేకింగ్ స్టైల్‌తో ఈ సినిమాను రూపొందించినట్లు తెలుస్తోంది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం విజయ్ సేతుపతి అభిమానులకు ఎలాంటి అనుభూతిని అందిస్తుందో చూడాలి. ‘ట్రైన్’ విడుదలైన కొద్ది వారాలకే విజయ్ సేతుపతి మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. దర్శకుడు త్యాగరాజన్ కుమారరాజా తెరకెక్కిస్తున్న ‘పాకెట్ నావెల్’ (గ్రాశీఎనెఏ చీశీజవశ్రీ) చిత్రాన్ని పొంగల్ కానుకగా జనవరి 14న విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. విభిన్నమైన కథాంశాలతో సినిమాలు రూపొందించే త్యాగరాజన్ కుమారరాజా, విజయ్ సేతుపతి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇలా డిసెంబర్, జనవరి నెలల్లో వరుసగా రెండు సినిమాలు విడుదల కానుండటం విశేషం. ఇక విజయ్ సేతుపతి కెరీర్‌లో మరో కీలకమైన ప్రాజెక్ట్ ‘స్లమ్‌డాగ్ 33 టెంపుల్ రోడ్’ (గ్రశ్రీబఎనశీస్త్ర 33 ఎవఎజూశ్రీవ =శ్రీఎన). డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల విషయంలో ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియోతో చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ డీల్ త్వరలోనే కొలిక్కి వస్తే, సినిమాను 2027 ఫిబ్రవరిలో థియేటర్లలో విడుదల చేయాలని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పూరి జగన్నాథ్ మార్క్ యాక్షన్, విజయ్ సేతుపతి నటన కలిస్తే సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో కనిపిస్తోంది. మరోవైపు విజయ్ సేతుపతి నటిస్తున్న ‘ఇంజి వెల్లం’ సినిమా విడుదల తేదీపై కూడా చర్చ జరుగుతోంది.

రాజమౌళి వారణాసి.. తెలుగు రాష్ట్రాల్లో భారీ డీల్..!



రాజమౌళి-మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న మోస్ట్ అడ్వెంచరస్ అండ్ అవైటేడ్ మూవీ వారణాసి. ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా కనిపించనుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్ వారణాసిపై అభిమానుల్లో భారీ ఆశలు పెంచేశాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ ఏడాది చివరికీ షూట్ ముగించేలా ప్లాన్ చేస్తున్నారు దర్శకధీరుడు. ఈ నేపథ్యంలోనే వారణాసికి సంబంధించి ఓ క్రేజీ టాక్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ మూవీ థియేట్రికల్ రైట్స్ కోసం భారీ డీల్ కుదిరిందని తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర భాషలకు సంబంధించిన థియేట్రికల్ రైట్స్ భారీ ధరకు అమ్ముడైనట్లు సమాచారం. ఈ మూవీ హక్కులను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ దాదాపు రూ.290 కోట్ల రికార్డ్ ధరకు సొంతం చేసుకున్నారని టాలీవుడ్ లేటెస్ట్ టాక్. అయితే దీనిపై ఎలాంటి అఫీషియల్ ప్రకటనైతే రాలేదు.భాషలు నేర్చుకోండి కాగా.. ఈ చిత్రాన్ని 2027, ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. రాజమౌళి చెప్పిన ప్రకారం ‘వారణాసి’లో రాముడు జీవించిన త్రేతాయుగం సీన్స్ కూడా ఉండనున్నాయి. ఇందులో భాగంగా మహేశ్.. శ్రీరాముడిగానూ కనిపించనున్నాడు.

